ప్రజాశక్తి
చిత్తూరు

బుధవారం
జనవరి-03
2018
పేజీలు -12

మానవ మృగం
కన్నతల్లిని కడతేర్చిన కొడుకు



ప్రజాశక్తి -వి.కోట: మానవత్వం మంటగలిసింది.. కన్నతలిపైనే అఘాయిత్యానికి పాల్పడి, గొంతు నులిమి హత్య చేసిన ఘటన సభ్యసమాజం తలదించుకునేలా చేసింది.. 'పున్నామ నరకం తప్పించాల్సిన' పెద్దకొడుకు తాగినమత్తులో చిత్రహింసలకు గురిచేశాడు. గొంతునులిమి చంపేశాడు. గతంలోనూ సొంత బంధువులపైనే అత్యాచారాలకు పాల్పడిన ఇతన్ని గ్రామస్తులు వెలివేశారు. అతని వేధింపులు భరించలేని భార్య పుట్టింటికి వెళ్లిపోయింది.. వి.కోట మండల పరిధిలోని శివునికుప్పం గ్రామంలో తల్లి బెల్లమ్మ(48)ను హత్య చేయడంతో, గ్రామస్తులు మరోసారి 'మానవ మృగానికి' దేహశుద్ధి చేసి పోలీసులకు అప్పగించారు. **(వార్త మెయిన్‌లో...)**

మానవ మృగాన్ని స్తంభానికి కట్టేసిన గ్రామస్తులు

నిరసనల నడుమ..
జన్మభూమి ప్రారంభం

- నిలదీతలు..అడ్డగింపులు.. నిరాసక్తత
- సమాధానం చెప్పలేక అధికారులు సతమతం
- పాకాల్లో పాల్గొన్న మంత్రి అమరనాథ్‌రెడ్డి
- పోలీసు పహారాలో కార్యక్రమం

ప్రజాశక్తి- చిత్తూరు ప్రతినిధి

రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తున్న జన్మభూమి కార్యక్రమాన్ని మన జిల్లాలో మంత్రి అమర్‌నాథ్‌రెడ్డి ప్రారంభించారు. చంద్రగిరి నియోజక వర్గంలోని పాకాల మండలంలో ఆయనతో పాటు జెడ్‌పి ఛైర్మెన్ గీర్వాణీ పాల్గొన్నారు. జిల్లా వ్యాప్తంగా తొలి రోజు మొత్తం 154 గ్రామ పంచాయతీల్లో, 31 మున్సిపల్ వార్డుల్లో ఈ కార్యక్రమం ప్రారంభమయ్యింది. ఇలా మొత్తం 185 ప్రాంతాల్లో జరిగింది.మొత్తం 64 మండలాల్లో ఎనిమిది నియోజక వర్గాల్లో ప్రారంభమయ్యింది. చిత్తూరు నియోజక వర్గంలో ఎంఎల్‌ఎ సత్యప్రభతో పాటు మేయర్ హేమలత పాల్గొన్నారు. కుప్పంలో ఎంఎల్‌సి గౌనివాని శ్రీనివాసులు పాల్గొన్నారు. మదనపల్లిలో ఎంఎల్‌సి దొరబాబు, ఎంఎల్‌ఎ తిప్పారెడ్డి జన్మభూమిని నిర్వహించారు. నగరిలో ఎంఎల్‌సి గాలిముద్దు కృష్ణమనాయుడు, పీలేరులో లిడ్‌క్యాప్ ఛైర్మెన్ ఎరిసాన్‌బాబు, పూతలపట్టులో ఎంఎల్‌సి సునీత, సత్యవేడులో ఎంఎల్‌ఎ తలారి ఆదిత్య ఆధ్వర్యంలో కార్యక్రమం జరిగింది. ఇక తంబళ్లపల్లిలో ఎంఎల్‌ఎ శంకర్, తిరుపతిలో సుగుణమ్మ పాల్గొన్నారు.

నిలదీతలు.. అడ్డగింపులు.. అరెస్టులు..నిరసనలతో జన్మభూమి ప్రారంభమయ్యింది. ఈ కార్యక్రమంతో ఒరిగేదీమీ లేదని పలు ప్రాంతాల్లో జనం రాకుండా పోయారు. దీంతో సభలన్నీ వెలవెలబోయాయి. ఎక్కువ ప్రాంతాల్లో గత జన్మభూమిల్లో ఇచ్చిన సమస్యల పరిష్కారంపై నిలదీశారు. జనానికి సమాధానం చెప్పలేక అధికారులు తలలు పట్టుకున్నారు. కొన్ని ప్రాంతాల్లో జనం నుంచి నిరసనలను పోలీసుల పహారాలో కార్యక్రమాన్ని ముగించాల్సి వచ్చింది.



పాకాలలో జన్మభూమిని ప్రారంభించిన మంత్రి అమరనాథరెడ్డి

అడ్డగింపులు.. నిరసనలు

కెవిబిపురం మండలంలో భూపంపిణీ భూములు ఎక్కడున్నాయో చూపించాలని తహాశీల్దార్‌ను అడ్డుకున్నారు. వరదయ్య పాళ్యం మండలంలో భత్తలవల్లం గ్రామంలో మంగళవారం మొదటిరోజు జరిగిన జన్మభూమి రసాభాసగా ముగిసింది. గత జన్మభూమిలో ఇచ్చిన అర్జీలకు ఎటువంటి పనులు చేపట్టకపోగా మళ్లీ విడతా జన్మభూమి నిర్వహించడంతో ఆగ్రహించిన గ్రామస్థులు అధికారులను అడ్డుకున్నారు. ఎంఎల్‌ఎ తలారి ఆదిత్య సర్ది చెప్పేందుకు ప్రయత్నించారు. అయినా జనం వినలేదు. 4 లో



నగరిలో జన్మభూమిని అడ్డుకుంటున్న టిడిపి నాయకుడు చలపతి

ఆటో, లారీ ఢీ ముగ్గురి దుర్మరణం



3

నిలువ నీడ లేదు

- నేలపైనే దుకాణాలు
- ఎండా వానకూ కష్టాలెన్నో
- పేరుకే రైతుబజార్

2



ప్రజాశక్తి-తిరుపతి రూరల్

రైతులు తమ పంటలను నేరుగా కొనుగోలుదారులకు విక్రయించే విధంగా ప్రభుత్వం చర్యలు చేపట్టి రైతు బజారును ఏర్పాటు చేసింది. తిరుపతి రాయల్‌చెరువు రోడ్డులోని రైతు బజారులో దాదాపు 52 దుకాణాలున్నాయి. రైతులతో పాటు వ్యాపారులకు కూడా ఇక్కడ దుకాణాలు కేటాయించారు. దీంతో దుకాణాలు చాలకపోవడంతో పలువురు రైతులు వారు పండించిన పంటను నేలపైనే, ఫుట్‌పాత్‌పై కూర్చోని అమ్మకాలు సాగిస్తున్నారు. ఎండా వానకు నరకయాతన అనుభవిస్తున్నారు.

2001లో రైతు బజారు ఏర్పాటు

తిరుపతి రాయల్‌చెరువు రోడ్డులోని రైతు బజారును 2001 ఫిబ్రవరి 21వ తేదీన ప్రారంభించారు. ఇందులో మొత్తం 52 దుకాణాలున్నాయి. అందులో 60 శాతం రైతులకు, 40 శాతం స్వయం సహాయక సంఘాలకు కేటాయించాలి. కానీ అందుకు భిన్నంగా ఇక్కడ ధన, రాజకీయ బలంతో కొందరు వ్యాపారులు ఈ దుకాణాల్లో పాగా వేశారు.

16 ఏళ్లుగా ఒకే యాజమాన్యం తిష్ట

ప్రభుత్వ ఆదేశాల ప్రకారం ఒక రైతుకు మూడు సంవత్సరాల వరకూ దుకాణాల గడువు ఉంటుంది. 4 లో

అధికారులను నిలదీసిన వార్డు ప్రజలు, టిడిపి నాయకులు



చంద్రన్న కానుకలు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్సీ గాలి ముద్దుక్రిష్ణమనాయుడు

ప్రజాశక్తి-నగరి

మున్సిపాలిటీ పరిధిలోని 1వ వార్డులో జన్మభూమి-మాఊరు కార్యక్రమం వార్డు కౌన్సిలర్ లత ఆధ్వర్యంలో మంగళవారం జరిగింది. ఈ సమావేశంలో ఛైర్ పర్సన్ కేజే శాంతి పాల్గొన్నారు. అయితే ఆ వార్డు ప్రజలు జన్మభూమి కమిటీ సభ్యుడు, టిడిపి 1వ వార్డు అధ్యక్షులు ఆర్.చలపతి అధికారులును నిలదీస్తూ జన్మభూమి కార్యక్రమంలో నాలుగు విడతలుగా జరిగిన అభివృద్ధి, ఇచ్చిన అర్జీలకు ఏమీ ప్రయోజనం లేకపోయిందని నిలదీశారు. మొక్కుబడిగా జన్మభూమి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారని అధికారులను నిలదీశారు. దీంతో అధికారులు హతాసులై అధికార టిడిపి నాయకుడైన వార్డు అధ్యక్షుడే జన్మభూమి వల్ల ఒరిగిందేమీ లేదని నిలదీయడం పట్ల అధికారులు విస్మయం చెందారు. జన్మభూమి కార్యక్రమానికి ఏరియా ఆస్పత్రి డాక్టర్లు, తహశీల్దార్ వంటి మండల స్థాయి అధికారులు హాజరు కాలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. అలాగే ప్రజల సమస్యలను గాలికి వదిలేశారని విచారం వ్యక్తం చేశారు. అందువల్ల ఈ జన్మభూమి కార్యక్రమాన్ని ఎందుకు నిర్వహిస్తున్నారని ఆని ఆయన అధికారులును ప్రశ్నించారు.అయితే ప్రస్తుతం జన్మభూమిలో ఇచ్చే అర్జీలకు తగిని పరిష్కారం మరో మూడు నెలలలో చూపకుంటే అమరాతిలో నిరాహార దీక్ష చేపడుతామని హెచ్చరించారు.ఇదేవిధంగా వైయస్ ఆర్ పార్టీకి చెందిన కౌన్సిలర్ ఆధ్వర్యంలో కూడా ఆ వార్డు ప్రజలు భూమి అర్జీలను అధికారులపైకి విసిరి గత జన్మభూమిలో ఇచ్చిన అర్జీలకు ఏమాత్రం సమాధానం లేదని, ప్రస్తుతం అర్జీలు ఇచ్చినా ప్రయోజనం ఏముంటుందని వార్డు ప్రజలు అధికారులను నిలదీశారు. ఏదేమైనా జన్మభూమి కార్యక్రమం ఆరంభంలోనే అటు అధికార టిడిపి, ప్రతిపక్ష పార్టీ వైకాపా వార్డు ప్రజల నుంచి వ్యతిరేకత చోటు చేసుకోవడం అధికారయంత్రాంగానికి మింగుడుపడని అంశంగా మారింది. అయితే జన్మభూమి కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్ పర్సన్ కేజే శాంతి, టిడిపి మాజీ అధ్యక్షులు రమేష్ బాబు, జన్మభూమి కమిటీ సభ్యులు దూర్వాసుల నాయుడు, కౌన్సిలర్ లత, ఆర్. చలపతి, టిడిపి ప్రధాన కార్యదర్శి గుణశేఖర్, కమిషనర్ సాంబశివరావు, పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.

పెనుమూరు : పేదల అభ్యున్నతే ప్రధాన లక్ష్యమని జిల్లా పరిషత్ ఛైర్‌పర్సన్ గీర్వాణీ చంద్రప్రకాష్ పేర్కొన్నారు. మండలంలోని 5వ విడత జన్మభూమి కార్యక్రమంలో భాగంగా కెసిపల్లి, తాటిమాకలపల్లి పంచాయతీలలో మాఊరు, జన్మభూమి గ్రామ సభలు మంగళవారం నిర్వహించారు. కార్యక్రమంలో నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ హరికృష్ణ, మోహన్ నాయుడు, జడ్‌పిటిసి రుద్రయ్య నాయుడు, ఎంపిపి హరిబాబు నాయుడు, సర్పంచ్ కృష్ణమూర్తి నాయుడు, శ్రీదేవి, ఎంఆర్‌ఒ రవి, పార్వతమ్మ, ఎస్‌ఐ చాంద్‌బాషా, మండల స్పెషల్ ఆఫీసర్ సరస్వతి, ఎంపిటిసిలు, తదితరులు పాల్గొన్నారు.

పుత్తూరు టౌన్, పుత్తూరు అర్బన్: ప్రభుత్వం చేపట్టే సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్సీ గాలిముద్దుకృష్ణమ నాయుడు పేర్కొన్నారు. రూరల్ మండలం నేషనూరు గ్రామంలో జన్మభూమి, మా ఊరు సమావేశాన్ని ఎంపిపి గంజిమాధవయ్య అధ్యక్షతన మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమెల్సీ మాట్లాడుతూ రాష్ట్రం రూ.16 వేల కోట్లు లోటు బడ్జెట్‌లో ఉన్నా రైతు రుణమాఫీ, మహిళలకు వడ్డీ రుణం, గ్యాస్ కనెక్షన్లు, గ్రామాలకు సిసి రోడ్లు, డ్రెయినేజీ కాలువలు, అంగన్‌వాడీ భవన నిర్మాణాలు, తాగునీటి సమస్య లేకుండా చేస్తుందని, ఫెంక్షన్ రెండు వందలను 1000 గా మార్చారని, ఎన్‌టిఆర్ గృహ నిర్మాణాల తరపున 7,700 ఇళ్లు మంజూరు చేశారని, ఇళ్లు లేని ప్రతి ఒక్కరు నివేదిక ఇస్తే మంజూరు చేయిస్తామని, రేషన్ కార్డు లేని వారికి కొత్త రేషన్ కార్డులు అందజేస్తున్నామని, ఒక కుటుంబంలో అన్నదమ్ముల ఇద్దరికి పెళ్లయిన తరువాత రెండు రేషన్ కార్డులు పొందుకోవచ్చని, ఇలాంటి సంక్షేమ పథకాలను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. అనంతరం చంద్రన్న భీమా తరుపున ప్రమాదానికి గురైన వారకి చెక్కులు పంపిణీ చేశారు. అలాగే సంక్రాంతి కానుకలు కూడా అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ నిర్మలా దేవి, వ్యవసాయాధికారి లక్ష్మీదేవి, పంచాయతీ రాజ్ డిఇ , సర్పంచి, ఇతర శాఖ అధికారులు , నాయకులు పాల్గొన్నారు.

అపరిశుభ్రంగా డ్రెయినేజీ కాలువ



డ్రెయినేజీ నిండిపోయున్న దృశ్యం

ప్రజాశక్తి-పుత్తూరు టౌన్

రూరల్ మండలం నేషనూరు గ్రామ పంచాయతీలో డ్రెయినేజీ కాలువ నిండి పొర్లుతున్నా అధికారులు కాని, సర్పంచ్‌గానీ పట్టించుకున్న దాఖలాలు లేవని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారను. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు స్వచ్ఛభారత్ ఏర్పాటు చేసి గ్రామాలను పరిశుభ్రంగా ఉంచాలని ఆదేశాలు జారీ చేస్తున్నా అధికారులు పట్టించుకోకుండా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. గ్రామంలో డ్రెయినేజీ నిండి ఉంటే వాటి ద్వారా దోమలు వ్యాపించి డెంగ్యూ, మలేరియా, చికెన్‌గున్యా వంటి వ్యాధులు విజృంభిస్తాయన్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి నిండిన డ్రెయినేజీని తొలగించాలని, లేనిపక్షంలో మండల పరిషత్ కార్యాలయం ఎదుట ధర్నా చేస్తామని గ్రామస్తులు హెచ్చరించారు.

ఎస్‌టియు క్యాలెండర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి-నగరి

నగరి ఎంఈవో పిఎన్.శ్రీదేవి మంగళవారం రాష్ట్రోపాధ్యా సంఘం (ఎస్టీయు) ఆధ్వర్యంలో డైరీలను, నూతన సంవత్సర కాలమాన పట్టికలను మంగళవారం ఆవిష్కరించారు. ఈకార్యక్రమంలో ఎస్టీయు రాష్ట్ర ఉపాధ్యక్షులు ఏ. వజ్రవేలు రెడ్డిచ మండల ఎస్టీయు అధ్యక్షులు మహేంద్రన్‌లు మాట్లాడుతూ రాష్ట్రంలోని ఉపాధ్యాయులుకు రావాల్సిన పాత పిఆర్‌సి బకాయిలు, రెండు డిఏలు, మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. అలాగే మండల ఉపాధ్యక్షులు రమేష్, అదనపు ప్రధానకార్యదర్శి గోపి ఆర్థిక కార్యదర్శి విఎన్. అయ్యప్పన్, ఎస్‌టియు కార్యకర్తలు, నాయకులు బాబు, దేవరాజులు, శ్రీనివాసులు, మునిరాణి, సుమతి, రమాదేవి, శ్రీదేవి, రవి, ద్రాక్షాయిణి, వై. రవి, జిల్లా కార్యదర్శి మురళి, జిల్లా ఉపాధ్యక్షులు జి. లక్ష్మీనారాయణ, కిషోర్ కుమార్, కమలాకృష్ణ, గణేషన్ తదితరులు కూడా పాల్గొన్నారు

ఆపరేటర్ల పోస్టులను భర్తీ చేయండి

ప్రజాశక్తి-నగరి

సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి కోదండయ్య విద్యుత్ శాఖ ఏడీకి వినతి పత్రం అందజేశారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీల ప్రకారం ఇంటింటికి ఒక ఉద్యోగం ఇవ్వలేదని ఆయన వాపోయారు. ప్రజల్లో వున్న నమ్మకాన్ని ప్రభుత్వం పోగొట్టుకుంటోందని ఎద్దేవా చేశారు. అందువల్ల నగరి పరిధిలో ఖళీగా వున్న విద్యుత్ సబ్ స్టేషన్లలో గత 9 నెలలుగా ఆపరేటర్లు లేక ఇబ్బందిగా వుందన్నారు. అందువల్ల వెంటనే చర్యలు తీసుకుని విద్యుత్ సబ్ స్టేషన్ల వద్ద ఖాళీగా వున్న ఆపరేటర్ల పోస్టులను భర్తీ చేయాలని కోరారు. అందుకు ఏడి స్పందించి తప్పకుండా సమస్యను పరిష్కరించేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈకార్యక్రమంలో ఆయనతోపాటు ఏఐవైయఫ్ నియోజకవర్గ అధ్యక్షులు విజయకుమార్, సిపిఐ నాయకులు హనుమంతు, సుబ్రమణ్యం, వాసురెడ్డి, తదితరులు వున్నారు.

తహశీల్దార్‌గా లోకేశ్వరి

ప్రజాశక్తి-రామచంద్రాపురం

మండలంలో తహశీల్దార్‌గా పనిచేసిన అంజాద్ హుస్సేన్ పదవీ విరమణ పొందడంతో నిమ్మనపల్లి మండలంలో పనిచేసిన ఎం.లోకేశ్వరి మంగళవారం తహశీల్దార్‌గా బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతుల సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకుని పరిష్కరించేందుకు కృషి చేస్తానన్నారు. భూముల సర్వే, వన్-బి అడంగళ్‌లో ఎలాంటి తప్పిదాలు జరగకుండా తగు చర్యలు తీసుకోనున్నట్లు ఆమె తెలిపారు.

తాగునీటి సమస్య తీర్చండి : సిపిఎం



మున్సిపల్ కమిషనర్‌తో సమస్యలను విన్నవిస్తున్న సిపిఎం నాయకులు

ప్రజాశక్తి-పుత్తూరు అర్బన్

మండల పరిధిలోని పిళ్లారుపట్టు గ్రామంలో జరుగుతున్న జన్మభూమి-మా ఊరు కార్యక్రమంలో తాయిమాంబపురానికి తాగునీరు ఇవ్వాలంటూ సిపిఎం నాయకులు అరుణ, పట్టణ కార్యదర్శి వెంకటేష్ గ్రామస్తులతో కలిసి డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తాయిమాంబపురంలో తాగునీటి ఎద్దడి తీవ్రంగా ఉందన్నారు. అలాగే డ్రెయినేజి కాలువలు, రోడ్లు లేవని, వ్యక్తిగత మరుగుదొడ్లు కూడా లేని దుస్థితిలో గ్రామం ఉందన్నారు. అయితే దీనిపై పలుమార్లు మున్సిపల్ అధికారులకు విన్నవించినా అధికారులు పట్టించుకున్న దాఖలాలు లేవన్నారు. ఇకనైనా గ్రామంలోని సమస్యలను పరిష్కరించాలంటూ జన్మభూమి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎంఎల్‌సి గాలి ముద్దుకృష్ణమనాయుడుకు వినతి పత్రం అందజేశారు. సమస్యను విన్న మున్సిపల్ కమిషనర్ వినతి పత్రం ఇవ్వండని చెప్పి అక్కడి నుంచి వెళ్లిపోయారు. దీంతో ఆ ప్రాంతంలో వాగ్వివాదం చోటుచేసుకుంది. అనంతరం మున్సిపల్ కమిషనర్ శ్రీహరిబాబు మాట్లాడుతూ తాగునీటి సమస్యలను తీర్చడానికి కొత్తగా బోరు వేసి మోటారు ద్వారా నీటి ఎద్దడి లేకుండా చూస్తామని హామీ ఇవ్వడంతో గ్రామస్తులు, సిపిఎం నాయకులు వెనుదిరిగారు.

పుత్తూరు అర్బన్, పుత్తూరు టౌన్ : మున్సిపల్ పరిధిలోని 2వ వార్డు కెఎంఅగ్రహారంలో జరిగిన జన్మభూమి-మా ఊరు కార్యక్రమంలో ఉద్రిక్తత వాతావరణం చోటుచేసుకుంది. 2వవార్డు వైసిపి కౌన్సిలర్ మునిబాయి, ఆమె భర్త శ్రీనివాసులు ఇరువురు సమస్యలను పరిష్కరించడంలేదని అధికారులతో వాగ్వివాదానికి దిగారు. ఆ సమయంలో మున్సిపల్ కమిషనర్, టిడిపి నాయకులు గణేష్‌కు, వీరికి మధ్య మాటా మాట పెరిగి తీవ్రతరం కావడంతో పోలీసులు జోక్యం చేసుకుని కౌన్సిలర్ మునిబాయిని, ఆమె భర్త శ్రీనివాసులును పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. దీంతో వైసిపి నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పోలీస్ స్టేషన్ వద్దకు చేరుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తాము ప్రజా సమస్యల పరిష్కారం కోసం మాట్లాడటానికి అవకాశం ఇవ్వాలని కోరగా, అధికారులు, టిడిపి నాయుకులు అడ్డుకున్నారని తెలిపారు. తమ వార్డులో పింఛన్లు, రేషన్‌కార్డులు ఇవ్వలేదని, గతంలో జన్మభూమి కార్యక్రమంలో ఇచ్చిన అర్జీల గురించి పట్టించుకోలేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. అనంతరం వైసిపి నాయకులు, 24వ వార్డు కౌన్సిలర్ డివిఎన్.ఎలుమలై స్టేషన్ వద్దకు వచ్చి ఎస్‌ఐ హనుమంతప్పకు సమస్య గురించి వివరించారు.



ప్రజా సమస్యలపై ప్రశ్నిస్తున్న 2 వార్డు కౌన్సిలర్ మునిబాయి

సుకన్య సమృద్ధి యోజన పథకంపై అవగాహన

ప్రజాశక్తి-నగరి

నగరి జన్మభూమి గ్రామ సభలో పోస్టల్ శాఖ సూపరింటెండెంట్ శ్రీనివాస్‌మూర్తి ,పుత్తూరు ఎస్పీ బి. మణిగండన్, సబ్ పోస్ట్ మాస్టర్ పివి. ఉదయ్ ల ఆధ్వర్యంలో ప్రధాని నరేంద్రమోడి ప్రవేశపెట్టిన సుకన్య పథకంలో బేటి బచావో, బేటి పడావో కార్యక్రమం ఉద్దేశాన్ని వార్డు ప్రజలకు వివరించారు. అలాగే పదేళ్ల లోపు అమ్మాయిలను సంరక్షించేందుకు, చదవించడానికి ఈ పథకం ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. ఈ పథకం కింద పదేళ్ల వయస్సు వున్న బాలికలు పేరున నేచురల్ గార్డియన్, లీగల్ గార్డియన్, సుకన్య సమృద్ధి ఖతాను పోస్టాపీసులో తెరవాలని తెలిపారు. ఒక ఖాతను కనీసం వెయ్యి రూపాయలతో ప్రారంభించి తదుపతి వంద రూపాయలను డిపాజిట్లను గుణిజాలంలో చేయవచ్చన్నారు. ఒక ఆర్థిక సంవత్సరంలో 1,50,000 మించరాదన్నారు. ఖాతా తెరిచిన నాటి నుంచి14 సంవత్సరాలు పూర్తి అయ్యే వరకు జమచేయాలన్నారు. అమ్మాయి వయస్సు 18 యేళ్లు నిండిన తరువాత ఆమె వివాహానికి లేదా చదువుకు అందుకు ముందు ఆర్థిక సంవత్సరం వరకు ఈ వడ్డీ అసలు కలిపి 1, 68, వేల రూపాయలుకు గాను 21 సంవత్సరాల తరువాత 5 లక్షల 42 వేల 119 రూపాయలు పొందవచ్చన్నారు. ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. అందుకు సంబంధించిన కరపత్రాలను పంపిణీ చేశారు.కాగా పోస్టల్ డిపార్టు మెంటులో సేవింగ్ ఖాతాలు, ఎన్‌ఎస్‌సి, ఎస్‌ఎస్‌ఏ, కేవిపి, ఎంఐఎస్ ఖాతాలు వాటి ప్రయోజనాలను వివరించారు.



సుకన్య పథకం గురించి వివరిస్తున్న దృశ్యం

23 వేల మందికి రుణాలు

11న పంపిణీ

ప్రజాశక్తి-చిత్తూరు అర్బన్

రాష్ట్ర ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు జన్మభూమి మాఊరు ముగింపు కార్యక్రమంలో 23 వేల మంది ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, కాపు సబ్సిడీ రుణాలు 23 వేల మందికి అందజేసేందుకు అవసరమైన ప్రణాళిక సిద్ధం చేసుకోవాలని వీడియో కాన్ఫరెన్స్‌లో ఎస్‌ఎల్‌బిసి కన్వీనర్ నరసింహరావు బ్యాంకర్లను ఆదేశించారు. మంగళవారం అమరావతి నుంచి బ్యాంకర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రద్యుమ్న జిల్లాలో సబ్సిడీ రుణాల పరిస్థితిని వివరిస్తూ జిల్లాలో 23,500 మందికి సబ్సిడీ రుణాల మంజూరు లక్ష్యానికి గాను ఇప్పటి వరకు 12,500 మంజూరు చేశామన్నారు. ఇంకా 10.833 మందికి ఈ నెల 10వ తేదిలోపు ఎస్‌ఎల్‌బిసి గెడ్‌లైన్స్ ప్రకారం రుణాలను మంజూరు చేయాల్సి ఉందన్నారు. వీడియో కాన్ఫెరెన్స్‌లో ఎల్‌డిఎం రామమోహన్‌రావు, ఎస్సీ కార్పోరేషన్ ఈడి కనకనరసారెడ్డి, బ్యాంకర్లు పాల్గొన్నారు.

గుండెపోటుతో మాజీ పాత్రికేయుడు మృతి



మృతి చెందిన మాజీ జర్నలిస్ట్ ఖాదర్‌బాషా

ప్రజాశక్తి-బి.కొత్తకోట: బి.కొత్తకోటకు చెందిన మాజీ జర్నలిస్టు ఖాదర్‌బాషా గుండెపోటుతో మంగళవారం మృతి చెందారు. పాత్రికేయరంగంలో అనేక సేవలందించిన ఖాదర్‌బాషా మృతి తీరని లోటని పలువురు పేర్కొన్నారు. ఈయన గతంలో బి.కొత్తకోట ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడిగాను, ఫోటో స్టూడియోస్ అసోసియేషన్ అధ్యక్షుడుగా బాధ్యతలు నిర్వర్తించారు. ఆయన మృతికి సంతాపంగా మంగళవారం ఫోటో స్టూడియోల యజమానులు సెలవు ప్రకటించుకున్నారు. ఆయన మృతిపట్ల పలువురు సీనియర్ నాయకులు సంతాపం తెలిపారు. సంతాపం తెలిపిన వారిలో తంబళ్లపల్లి ఎమ్మెల్యే జి.శంకర్‌యాదవ్, మాజీ ఎమ్మెల్యే ఎవి.లక్ష్మీదేవమ్మ, తంబళ్లపల్లి కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త ఎంఎన్.చంద్రశేఖర్‌రెడ్డి, టిటిడి పాలకమండలి మాజీ సభ్యులు సుబ్రమణ్యం, ఎంపిపి పాగొండ ఖలీల్ అహ్మద్, జెడ్‌పిటిసి కంచి రెడ్డెప్పరెడ్డి, టిడిపి రాష్ట్ర కార్యదర్శి పర్వీన్‌తాజ్, మాలిక్, ఉపాధ్యాయ సంఘం నాయకులు, అధికారులు, జర్నలిస్టులు ఉన్నారు.

టాస్క్‌ఫోర్స్ సిబ్బందిపై కత్తులతో దాడి

రెండు రౌండ్లు గాల్లోకి కాల్పులు

తిరుపతి (మంగళం): శ్రీవారిమెట్టు అటవీ ప్రాంత సమీపంలోని సద్దికూడు బండ వద్ద దేవుడిగుడి ప్రాంతంలో 60మంది స్మగ్లర్లు కూంబింగ్ నిర్వహిస్తున్న ఆర్ఐ భాస్కర్ బృందానికి తారసడ్డారు. లొంగిపొమ్మని సూచించినా టాస్క్‌ఫోర్స్‌పై స్మగ్లర్లు రాళ్లతో, కత్తులతో దాడికి దిగారు. ఈ దాడిలో టాస్క్‌ఫోర్స్ కానిస్టేబుల్ హరికృష్ణకు గాయాలయ్యాయి. దీంతో టాస్క్‌ఫోర్స్ సిబ్బంది గాల్లోకి రెండు రౌండ్లు కాల్పులు జరిపారు. వారి వద్ద వున్న దుంగలను స్వాదీనం చేసుకోడానికి వెళ్తుండగా మరోసారి రాళ్లదాడిగి దిగారు. దీంతో మరోసారి గాల్లోకి కాల్పులు జరిపారు. స్మగ్లర్లు ఎతైన ప్రదేశంలో ఉండడం వల్ల టాస్క్‌ఫోర్స్ తీవ్రంగా కృషి చేసినప్పటికీ పట్టుకోలేకపోయారు. పదిమంది మాత్రమే సిబ్బంది ఉండడం అందులో దట్టమైన చీకటికావడంతో స్మగ్లర్లు అడవిలోకి పారిపోయారు. ఈ దాడుల్లో 32 ఎర్రచందనం దుంగలను పట్టుకున్నారు.



రాష్ట్ర స్థాయిలో విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి-కలికిరి: రాష్ట్ర స్థాయి క్రీడాపోటీల్లో కలికిరి మహాత్మా జ్యోతిబాపు పూలే వెనుకబడిన సంక్షేమ తరగతుల గురుకుల పాఠశాల విద్యార్థినీలు ఉత్తమ ప్రతిభ చాటారని ప్రిన్సిపల్ కృష్ణవేణి తెలిపారు. గత డిసెంబర్ 27, 28 తేదీల్లో విశాఖపట్నం జిల్లా సింహాచలంలో జరిగిన పరుగుపందెం పోటీల్లో ఎం.శిరీష 9వ తరగతి విద్యార్థిని 15 మిటర్లు, 800 మిటర్ల పరుగుపందెంలో రాష్ట్ర స్థాయిలో ప్రథమ స్థానం సాధించిందని అన్నారు. అలాగే షార్ట్‌పుట్ విభాగంలో ఎన్.శ్రీప్రియ 9వ తరగతి రాష్ట్ర సాయిలో ప్రథమ స్థానం సాధించింది. అంతే కాకుండా రాష్ట్ర స్థాయిలో మహిళా విభాగంలో ఓవర్‌ఆల్ చాంఫియన్ షిప్ కలికిరి పాఠశాల కైవసం చేసుకుందని రాష్ట్ర స్థాయి మహిళా స్పోర్ట్ విభాగంలో ఓవర్‌ఆల్ ఛాంపియన్ షిప్‌కప్‌ను కూడా సొంతం చేసుకుందని తెలిపారు. డిస్కస్‌త్రో, జావలిన్ త్రో విభాగంలో ఎం.శ్రావణి రాష్ట్ర స్థాయిలో రెండవ స్థానం సాధించింది. కబడ్డీ పోటీల్లో కలికిరి పాఠశాల రెండవ స్థానం సాధించింది. ఈ పోటీల్లో పాఠశాల విద్యార్థినీలు ఉత్తమ ప్రతిభ కనబరచడంలో పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయురాలు టి.విమలా కృషిని, విద్యార్థులను ప్రధానోపాధ్యాయురాలు అభినందించారు.

ఆటో, లారీ ఢీ ముగ్గురి దుర్మరణం

ప్రజాశక్తి - గంగవరం: చిత్తూరుజిల్లా గంగవరం మండలం కల్‌పల్లి దగ్గర ఆటో, లారీ ఢీకొన్న ఘటనలో ముగ్గురు దుర్మరణం పాలయ్యారు. ఈ ఘటన మంగళవారం చోటు చేసుకుంది. పోలీసుల వివరాల మేరకు...కల్‌పల్లి నుంచి పలమనేరుకు వస్తున్న ఆటోను పుంగనూరు వైపు వెళుతున్న లారీ మలుపు వద్ద ఓవర్‌టేక్ చేయబోయి ఢీకొంది. ఈ ఘటనలో చిన్నమనాయునిపల్లికి చెందిన ఆటో డ్రైవర్ సుబ్రమణ్యం(30), పలమనేరుకు చెందిన అలెక్స్ పెయింటర్(50) అక్కడికక్కడే మృతి చెందాడు. మిగిలినవారిని ప్రభుత్వాస్పత్రికి తరలించగా చికిత్స పొందుతూ మున్నాభి(51) మృతిచెందింది. ఆటోలో క్షతగాత్రులైన షర్మిల(25), పర్వానా(25), గజేంద్ర(30), మేనక(30), మల్లిక(25)లను మెరుగైన చికిత్స కోసం వేలూరు సిఎంసికి తరలించారు. సిఐ మధుసూదన్‌రావు ఎస్ఐ రాజశేఖర్ హుటాహుటిన సంఘటనా స్థలానికి చేరుకుని కేసు దర్యాప్తు చేస్తున్నారు.

ప్రేమికుల ఆత్మహత్యాయత్నం

ప్రజాశక్తి-పెనుమూరు: ప్రేమికులు ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన సంఘటన పెనుమూరు మండలంలో మంగళవారం చోటుచేసుకుంది. స్థానికుల కథనం మేరకు.. అత్తిమానపల్లికి చెందిన భాస్కర్‌కు పునేపల్లికి చెందిన ఒక యువతికి 4 సంవత్సరాల క్రితం వివాహమైంది. అలాగే అత్తిమానపల్లికి చెందిన పద్మకు, వెదురుకుప్పం మండలానికి చెందిన ఒక యువకుడికి 2 సంత్సరాల క్రితం వివాహమైంది. కొన్ని కారణాల వల్ల భాస్కర్‌ను భార్య వదిలివేసింది. అలాగే పద్మను కూడా తన భర్త వదిలివేశాడు. పద్మ, భాస్కర్ ఇరువురు ఒకే గ్రామానికి చెందడం వల్ల గొడవల తరువాత ఇరువురూ ఒకే ఊరికి వారి కుటుంబీకుల చెంతకు చేరుకున్నారు. గత కొన్ని రోజుల నుంచి భాస్కర్, పద్మలు ప్రేమించుకుంటున్నారు. ఈ మధ్యనే దేవాలయంలో వివాహం చేసుకున్నారు. దీంతో భాస్కర్ మొదటి భార్య పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదు చేసింది. భార్య ఉండగానే ఇంకొక వివాహం ఎలా చేసుకుంటారని ఫిర్యాదులో పేర్కొంది. ఈ నేపథ్యంలో భాస్కర్, పద్మలు గులికల మందు తాగి కనిగల్ల గుట్టపై ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డారు. విషయం తెలిసిన కుటుంబసభ్యులు ప్రభుత్వ హాస్పిటల్‌కు తరలించారు. పరిస్థితి తీవ్రంగా ఉండటం వల్ల చిత్తూరు ప్రభుత్వాస్పత్రికి 108 వాహనంలో తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

గోల్డెన్‌వ్యాలీ ప్రిన్సిపల్‌కు అరుదైన పురస్కారం

ప్రజాశక్తి-కురబలకోట: అంగళ్ళు సమీపంలోని గోల్డెన్‌వ్యాలీ ఇంటిగ్రేటెడ్ కళాశాల ప్రిన్సిపల్ నారాయణ్‌మాదేషన్‌కు బెస్ట్ అకడమిక్ అడ్మినిస్ట్రేటర్ ఆఫ్ ది ఇయర్ 2017గా ఎంపికైయ్యారని గోల్డెన్‌వ్యాలీ ఛైర్మన్ ఎన్‌వి.రమణారెడ్డి తెలిపారు. జాతీయస్థాయిలో నిర్వహించే శాస్త్రవేత్తల అసోసియేషన్ ఆఫ్ కౌన్సిల్ ఆఫ్ డెవలపర్స్, అధ్యాపకుల విభాగానికిగానూ భారతదేశ ప్రభుత్వ పరిశోధనా సంస్థ అసాధారణమైన ధృవపత్రం గ్లోబల్ అవార్డ్స్ 2017 లభించింది. ఇది 30 డిసెంబర్ 2017 రోజున ఈ అవార్డుని గోవాలో నిర్వహించిన అవార్డుల ప్రధానోత్సవంలో అందుకోవడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా ఛైర్మన్ రమణారెడ్డి, కళాశాల అధ్యాపక బృందం, హెచ్‌ఓడిలు విద్యార్థులు ప్రిన్సిపల్‌ను అభినందిస్తూ శుభాకాంక్షలు తెలిపారు.



అవార్డును అందుకుంటున్న గోల్డెన్‌వ్యాలీ ప్రిన్సిపల్

విద్యార్థినులతో కలిసి భోజనం



ప్రజాశక్తి-మొలకలచెరువు: విద్యార్థినులు క్రమశిక్షణతో కూడిన విద్యను అలవర్చుకోవాలని మొలకలచెరువు సిఐ రుషికేశవ అన్నారు. మంగళవారం ఆయన దత్తత తీసుకున్న కస్తూరిబా గాంధీ బాలికల పాఠశాల నందు విద్యార్థినులతో, ఉపాధ్యాయులతో సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ బాలికలు అన్ని రంగాల్లో రాణించాలన్నారు. అనంతరం విద్యార్థినిలతో కలిసి సహసంపంతి భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో ఎసై ఈశ్వరయ్య, పాఠశాల ఉపాధ్యాయినీలు నిర్మళ, ప్రమీళ, విద్యార్థినీలు పాల్గొన్నారు.

(మొదటి పేజీ తరువాయి)

నిరసనల నడుమ..
జన్మభూమి ప్రారంభం

పక్క రాష్ట్రాల్లో ఉన్న వారికి ఇళ్ల కేటాయిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. దీంతో ఇక్కడ గందరగోళం నెలకుంది. చివరకు పోలీసుల రక్షణలో జన్మభూమి కార్యక్రమాన్ని ముగించాల్సి వచ్చింది. పుత్తూరు మున్సిపాలిటీలో రెండో వార్డు అగ్రహారం గ్రామంలో జరిగిన కార్యక్రమంలో వైసిపి కౌన్సిలర్ భర్త శ్రీనివాసులకు అధికారులకు మధ్య వాదోపవాదాలు చోటు చేసుకున్నాయి. రోడ్డు విస్తరణ లో ఇళు కోల్పోయిన వారికి స్థలాలు చూపించకుండా రెవిన్యూ అధికారులు గాలికి వదిలేసారని ఆవేదన వ్యక్తం చేశారు. గుడిపల్లి మండలంలోని చెట్టిపల్లి గ్రామపంచాయతీలో నిర్వహించిన కార్యక్రమంలో గోవిందపల్లి గ్రామస్తులు రెవెన్యూశాఖను చుట్టుముట్టారు. రెండు జన్మభూమిల్లో శ్మశానానికి దారి కల్పించాలని అధికారులకు, నాయకులు విన్నవించుకుంటున్నా ఇదివరకు సమస్యను పరిష్కరించకపోవడం దారుణమని రెవెన్యూశాఖపై ఆగ్రహం వ్యక్తం చేశారు. వెదురుకుప్పం, సత్యవేడు మండలాల్లో మధ్యాహ్నం పన్నెండు గంటలు అవుతున్న జన్మభూమి ప్రారంభంకాలేదు. పలు ప్రాంతాల్లో జనం లేకుండా సభలు వెలవెల బోయాయి.

4న అవగాహన సదస్సు

ప్రజాశక్తి-తిరుపతి సిటి

విద్యుత్ రెగ్యులేటరీ కమిషన్ బహిరంగవిచారణపై ఈ నెల 4న అవగాహన సదస్సు నిర్వహిస్తున్నట్లు రైతు సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు మాగంటి గోపాల్‌రెడ్డి తెలిపారు. స్థానిక ప్రెస్‌క్లబ్‌లో మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ విద్యుత్ వినియోగదారులకు విద్యుత్ ఛార్జీలను నిర్ణయించేందుకు వినియోగదారుల అభిప్రాయల సేకరణ జరుపుతుందన్నారు. విద్యుత్ చార్జీలు పెంచబోమని హామీ ఇచ్చిన చంద్రబాబు ప్రభుత్వం మళ్ళీ చార్జీలు పెంచేందుకు బహిరంగ విచారణ చేస్తామనడం విడ్డూరంగా ఉందన్నారు. ముందుగానే నిర్ణయించి కంటితుడుపు చర్యలాగా విచారణ జరుపుతామనడం సరైనది కాదన్నారు. దీన్ని వినియోగదారులు పూర్తిగా వ్యతిరేకించాలన్నారు. ఈ నెల 4న చిత్తూరులోని హైవేరోడ్డు పాతమండీల సముదాయంలో మధ్యాహ్నం 3 గంటలకు జరిగే కార్యక్రమానికి వినియోగదారులు హాజరై జయప్రదం చేయాలని కోరారు. ఈ సమావేశంలో రాజేంద్రరెడ్డి, కేశవులరెడ్డి, నాధమునిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పోలవరానికి రాహు కేతువులు టిడిపి, బిజెపి

ప్రజాశక్తి-తిరుపతి సిటి

పోలవరం ప్రాజెక్టు నిర్మాణానికి టిడిపి, బిజెపి పార్టీలు రాహుకేతువులుగా దాపురించాయని మాజీ ఎంపి తులసీరెడ్డి విమర్శించారు. స్థానిక ప్రెస్‌క్లబ్‌లో మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ పోలవరం కాంగ్రెస్‌పార్టీ మానస పుత్రిక అని పేర్కొన్నారు. 1985 తర్వాత ఎక్కువ సంవత్సరాలు రాష్ట్రాన్ని పాలించింది టిడిపి ప్రభుత్వమేనని గతంలో బాబు అధికారంలో ఉన్నప్పుడు కూడా పోలవరానికి పైసా ఖర్చు చేయలేదన్నారు. 2004లో అధికారంలోకి వచ్చిన తర్వాత అప్పటి కాంగ్రెస్ ముఖ్యమంత్రి వైఎస్ఆర్ పోలవరం నిర్మాణానికి నిధులు వెచ్చించారని, 90శాతం అనుమతులు సాధించారని, నిర్మాణ పనులను ప్రాంరభించారన్నారు. కాంగ్రెస్ హయంలో 32 శాతం పోలవరం పనులు పూర్తి చేశామన్నారు. రాష్ట్ర విభజన సమయంలో పోలవరాన్ని జాతీయ ప్రాజెక్టుగా ఎంపిక చేసి చట్టంలో సైతం చేర్చామని గుర్తు చేశారు. కానీ బాబు కాసులకు కక్కుర్తి పడి రాష్ట్రమే పోలవరం పనులు చేపడుతుందని చెప్పి ఇప్పటికి కనీసం 19 శాతం పనులే చేశారన్నారు. పోలవారాన్ని నాణ్యతగా 2018లోపు పూర్తి చేయాలని కోరుతూ కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఈ నెల 7, 8, 9 తేదీల్లో ధవలేశ్వరం నుంచి పోలవరం వరకు పాదయాత్ర చేయనున్నట్లు తెలిపారు. పోలవరంపై ప్రజలకు పూర్తిస్థాయిలో అవగాహన కల్పించి బాబు కుటిల తత్వాన్ని ఎండగడతామన్నారు. ఈ సమావేశంలో వేణుగోపాల్‌రెడ్డి, మోహన్, దొడ్డారెడ్డి రాంభూపాల్‌రెడ్డి, యార్లపల్లి గోపి, ప్రమీలమ్మ, సావిత్రి యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు క్రీడలలో రాణించాలి



క్రీడలలో రాణించిన విద్యార్థులతో అసోసియేట్ డీన్ ఆచార్య రాజరాజేశ్వరి

ప్రజాశక్తి - క్యాంపస్: వ్యవసాయ విద్యార్థులు చదువుతో పాటు క్రీడలలోనూ రాణించాలని ఎస్వీ వ్యవసాయ కళాశాల అసోసియేట్ డీన్ ఆచార్య రాజరాజేశ్వరి పేర్కొన్నారు. ఆచార్య ఎన్. జి. రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం పరిధిలోని వ్యవసాయ, వ్యవసాయ ఇంజనీరింగ్ కళాశాల అంతర క్రీడల పోటీలు మూడు దశలలో జరిగాయి. ఈ పోటీలలో ఎస్వీ వ్యవసాయ కళాశాల విద్యార్థులు ఉత్తమ ప్రదర్శన చూపించారు. ఈ క్రీడలలో రాణించిన ఎస్వీ వ్యవసాయ విద్యార్థులను అసోసియేట్ డీన్ అభినందించారు. విద్యార్థులు అన్ని రంగాలలో రాణించడం వలన బహుముఖ ప్రజ్ఞావంతులుగా ఎదుగుతారని వెల్లడించారు. క్రీడల వలన విద్యార్థులలో మానసిక ఒత్తిడి కూడా దూరమవుతుందన్నారు. ఈ క్యారక్రమంలో అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు

మహిళా వర్సిటీలో 'జన్మభూమి-మావూరు'



ప్రజాశక్తి - క్యాంపస్: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన 5వ విడత 'జన్మభూమి-మావూరు' కార్యక్రమాన్ని శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం వీసీ ఆచార్య వి.దుర్గాభవాని ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్వహించిన గ్రామ సభలలో ఆమె మాట్లాడుతూ ప్రజలు ప్రభుత్వ పథకాలపై అవగాహన కలిగి ఉండాలని, వాటిని సక్రమంగా అమలు జరిగేలా చూడాలని కోరారు. ప్రజలకు సకాలంలో ఫించన్లు అందుతున్నాయా.. అని అడిగి విచారించారు. చంద్రగిరి మండలంలోని ప్రజలకు అవగాహనా కలిగించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ కో ఆర్డినేటర్లు సువర్ణలతాదేవి, జన్మభూమిమావూరు కోఆర్డినేటర్ మురగయ్య, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

జగన్‌చే నూతన క్యాలెండరు ఆవిష్కరణ

ప్రజాశక్తి - క్యాంపస్ : యువజన, శ్రామిక, రైతు కాంగ్రెస్ విద్యార్థి సంఘం నాయకుడు వి.హరిప్రసాద్‌రెడ్డి ఆధ్వర్యంలో 2018వ నూతన సంవత్సర క్యాలెండరును ఆ సంఘం వ్యవస్థాపకులు వైఎస్.జగన్మోహన్‌రెడ్డిచే ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జగన్మోహన్‌రెడ్డి మాట్లాడుతూ కొత్త సంవత్సరంలో రైతులకు, శ్రామికులకు, విద్యార్థులకు అందరికి మేలు జరగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం విద్యార్థి సంఘం నాయకులు మురళీధర్, హేమంత్‌కుమార్‌రెడ్డి, సుధాకరరెడ్డి, సాయి, సతీష్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

(మొదటి పేజీ తరువాయి)

నిలువ నీడ లేదు

కానీ ఇక్కడ వ్యాపారులు రాజకీయ బలంతో దుకాణాలను 16 ఏళ్లుగా పాగా వేసి తమ దందాను కొనసాగిస్తున్నారు. మార్కెటింగ్ అధికారుల దృష్టికి తీసుకెళ్లినా పట్టించుకోవడం లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

కూరగాయలకు ప్రొవిజన్స్

రైతు బజారుకు వచ్చిన కొనుగోలుదారునికి కూరగాయలతో పాటు నిత్య అవసర సరుకులు ఒకే ప్రాంతంలో లభించాలన్న ఉద్దేశంతో ప్రొవిజన్స్ స్టోర్స్ దుకాణాలు కేటాయించారు. డిఆర్‌డిఎ ద్వారా సర్టిఫై పొందిన డ్వాక్రా గ్రూపులకు 5 దుకాణాలు, గృహ మిత్ర కింద నిత్యవసర సరుకులు అమ్ముకోవడానికి మరో 5 దుకాణాలు, బియ్యం బస్తాలు అమ్మడానికి రైస్ మిల్లర్స్ అసోసియేషన్ వారికి మరో 3 దుకాణాలు అందించారు. మిగిలిన 39 దుకాణాలలో కొన్నింటిని మాత్రమే రైతులకిచ్చారు. మిగిలినవి దళారీ వ్యాపారుల చేతుల్లోనే ఉంది.

నిబంధనలు ఇవే..

రైతు తన పాస్ బుక్కుతో పాటు పొలానికి సంబంధించిన 10(1) అడంగళ్, రైతు తానేనని స్థానిక గ్రామ రెవెన్యూ అధికారి లేదా తహశీల్దార్ సర్టిఫై చేసిన మంజూరు పత్రాన్ని ఆధార్ కార్డు జిరాక్స్ పత్రాలను రైతుబజారు అధికారులకు సమర్పించాలి. రైతు బజారు అధికారులు క్షేత్ర స్థాయిలో పరిశీలించిన నిజనిర్ధారణ చేసుకున్న తర్వాతే దుకాణాలు కేటాయించాలి. అలా ప్రస్తుతం వంద మందికిపైగా రైతులు ఇక్కడ విక్రయాలు కొనసాగిస్తున్నారు.

నిలువ నీడ లేదు...

అర్హులైన రైతులకు రైతు బజారులో నిలువ నీడ (దుకాణాలు) లేకపోవడంతో నేలపైన, ఫుత్‌పాత్‌లపైనే రైతులు తాము పండించిన పంటను విక్రయించాల్సిన దుస్థితి నెలకొంది. ఎండకు ఎండుతూ వానకు తడుస్తూ వ్యాపారాన్ని కొనసాగిస్తున్నారు. గత ఆగస్టులో మార్కెటింగ్ శాఖ కమిషనర్ తిరుపతి పర్యటనలో భాగంగా రైతు బజారును సందర్శించారు. రైతులు పడుతున్న అవస్థలను గుర్తించారు. అదనపు దుకాణాల నిర్మాణానికి నివేదికలు పంపించాలని మార్కెటింగ్ శాఖ ఇంజినీరింగ్ విభాగపు అధికారులను ఆదేశించారు. ఆ నివేదికలు ఏమయ్యాయో అంతుపట్టని పరిస్థితి.



నేలపైనే విక్రయాలు

మా పొలంలో పండించిన ఆకుకూరలు, కూరగాయలను ఏడేళ్లుగా రైతు బజారులో విక్రయిస్తున్నాను. నాకు దుకాణం లేకపోవడంతో నేలపైనే కూర్చొని అమ్మకాన్ని సాగిస్తున్నాను. వర్షం వచ్చినప్పుడు మండుటెండల్లో చాలా ఇబ్బంది పడాల్సి వస్తోంది. వర్షానికి కూరగాయలు తడిస్తే కుళ్లిపోయే పరిస్థితి.

- నారాయణమ్మ, కొత్తచానంబట్ల, చంద్రగిరి మండలం

దుకాణాలు ఏర్పాటు చేయాలి

ఇక్కడ ఆరేళ్లుగా కూరగాయలు విక్రయిస్తున్నా. ఇటీవల ఒక అధికారి రైతు బజారుకు వచ్చినప్పుడు కష్టాలు చెప్పుకున్నా. అదనపు దుకాణాలు నిర్మించి రైతులకు కేటాయిస్తామని వాగ్దానం చేశారు. ఆ దిశగా అధికారులు కృషి చేస్తే రైతులకు ఎటువంటి ఇబ్బంది ఉండదు. మాకు నీడ కల్పించిన పుణ్యం అధికారులకు ఉంటుంది.



- మాధవరెడ్డి, అడపారెడ్డిపల్లి, తిరుపతి రూరల్ మండల

16న పార్వేట ఉత్సవం

ప్రజాశక్తి-తిరుమల

తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామివారి పార్వేట ఉత్సవం సంక్రాంతి కనుమ పండుగనాడైన జనవరి 16న అత్యంత ఘనంగా జరగనుంది. అదేరోజున గోదాపరిణయోత్సవం విశేషంగా నిర్వహిస్తారు. ఈ సందర్భంగా మధ్యాహ్నం 1 గంటకు శ్రీ మలయప్పస్వామివారు, శ్రీ కష్ణస్వామివారు పార్వేట మండపానికి వేంచేస్తారు. అక్కడ ఆస్థానం, పారువేట కార్యక్రమాలు నిర్వహిస్తారు.

పురంధరదాస ఆరాధనోత్సవం

ప్రముఖ కన్నడ సంగీత పదకవితా పితామహుడయిన శ్రీ పురంధరదాస ఆరాధన మహోత్సవాన్ని జనవరి 16న తిరుమలలో ఘనంగా నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా సాయంత్రం 6 గంటలకు నారాయణగిరి ఉద్యానవనాలకు శ్రీవారి ఆలయం నుండి శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ మలయప్పస్వామివారి ఉత్సవమూర్తులను ఊరేగింపుగా తీసుకెళ్లి ఊంజల్‌సేవ నిర్వహిస్తారు. ఇందులో ప్రముఖ కళాకారులు పాల్గొని శ్రీ పురందరదాస కీర్తనలను గానం చేస్తారు. టిటిడి దాససాహిత్య ప్రాజెక్టు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహిస్తారు.

ఆర్జితసేవలు రద్దు

ఈ ఉత్సవాల కారణంగా జనవరి 16న శ్రీవారి ఆలయంలో నిర్వహించే తోమాలసేవ, అర్చన, అష్టదళపాదపద్మారాధన, కల్యాణోత్సవం, ఊంజల్‌సేవ, బ్రహ్మోత్సవం, వసంతోత్సవం, సహస్రదీపాలంకార సేవలను టిటిడి రద్దు చేసింది.

శ్రీవారి సేవలో ఉడిపి పీఠాధిపతి విద్యాతీర్థ



ప్రజాశక్తి-తిరుమల

తిరుమల శ్రీవారిని ఉడిపి పాలిమారు మఠం పీఠాధిపతి శ్రీవిద్యాదీశ్ తీర్థ దర్శించుకున్నారు. మంగళవారం ఉదయం ఆలయానికి విచ్చేసిన ఆయనకు స్వయంగా టిటిడి ఈఓ అనిల్‌కుమార్ సింఘాల్, ఆలయ అర్చకులు ఇష్టికాఫల్ స్వాగతం పలికారు. దర్శనం అనంతరం రంగనాయక మండపంలో ఈఓ స్వామివారి తీర్థప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ డిప్యూటీ ఈవో కోదండరామారావు, పేష్కార్ రమేష్ బాబు, బొక్కసం ఇన్‌ఛార్జి గురురాజ తదితరులు పాల్గొన్నారు.

తిరుమలలో భక్తుల రద్దీ సాధారణం

ప్రజాశక్తి-తిరుమల

తిరుమలలో భక్తుల రద్దీ సాధారణంగా ఉంది. మంగళవారం దాదాపు 46,968 మంది భక్తులకు సాయంత్రానికి దర్శనం కల్పించినట్లు ఆలయ అధికారులు వెల్లడించారు. వైకుంఠం క్యూ కాంప్లెక్స్-2లో మరో 15 కంపార్ట్‌మెంట్‌లలో భక్తులు దర్శనం కోసం వేచియున్నారని, వీరికి సరాసరి 5 నుండి 7 గంటల సమయం పట్టే అవకాశం ఉందని తెలిపారు.

పెరిగిన హుండీ ఆదాయం

తిరుమలలో ఓ మోస్తారుగా భక్తులు రద్దీ ఉన్నా శ్రీవారి హుండీ ఆదాయం మాత్రం 3.04కోట్లు లభించినట్టు తెలిపారు. విరాళాల విభాగానికి 21లక్షల రూపాయలను దాతలు అందజేశారని చెప్పారు. అన్నప్రసాదం ట్రస్టుకు 11లక్షలు, శ్రీభాలాజీ ఆరోగ్యవరప్రసాదిని ట్రస్టుకు 10లక్షలు దాతలు అందజేశారని తెలిపారు.

నేడు కల్యాణోత్సవం

ప్రజాశక్తి-తిరుపతి సిటి


కోదండరామస్వామి ఆలయంలో ఈ నెల 3న స్వామివారి కళ్యాణోత్సవం నిర్వహిస్తున్నట్లు టిటిడి పిఆర్‌వో డాక్టరు టి.రవి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 11 గంటలకు జరిగే కల్యాణోత్సవాల్లో భక్తులు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

న్యాయం అడిగితే అరెస్టా..!


శాంతీయుతంగా ర్యాలీ నిర్వహిస్తున్న అఖిలపక్ష నాయకులు

ప్రజాశక్తి - కుప్పం :
కుప్పం మండలంలో నిర్మిస్తున్న రింగ్‌రోడ్డు నిర్మాణానికి భూములు, గృహాలు కోల్పోతున్న వారికి నష్టపరిహారం ఇవ్వమని అడిగినందుకు స్థానిక కార్మిక నాయకుడు, వైసిపి నేత రంగయ్యపై పోలీసులు అక్రమంగా కేసు పెట్టడాన్ని నిరసిస్తూ మంగళవారం వైసిపి పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ డాక్టర్ కె. చంద్రమౌళి, అఖిలపక్షం నాయకులు డాక్టర్ సురేష్‌బాబు ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. మహాత్మాగాంధీ, డాక్టర్.బి.ఆర్. అంబేద్కర్, దివంగత వై.ఎస్. రాజశేఖర్‌రెడ్డి విగ్రహాలకు పూలమాలలువేసి మాట్లాడుతూ రింగ్‌రోడ్డు నిర్మాణంతో భూములు, భవనాలు కోల్పోతున్న రైతులు నష్టపరిహారం చెల్లించిన తరువాత పనులను ప్రారంభించాలని కోరారు. అధికారులు ఎటువంటి పరిహారం ఇవ్వకుండా పనులు ప్రారంభించారు. దీంతో రైతులు వైఎస్ఆర్ పార్టీ వారిని ఆశ్రయించడంతో 26తేదిన అధికారులతో చర్చించడానికి వెళ్ళిన కార్మిక నాయకుడు రంగయ్యపై అక్రమ కేసు బనాయించిన విషయం విధితమే. అక్రమ కేసు బనాయించినా న్యాయానికి కట్టుబడి ఉంటానంటూ నాయకులతో, కార్యకర్తలతో పోలీస్‌స్టేషన్‌కు ర్యాలీగా వెళ్లాడు. చంద్రమౌలి మాట్లాడుతూ 2014 నుంచి 2017 వరకు నాలుగు మండలాల్లో వైసిపి నాయకుల మీద అక్రమంగా 36 కేసులు నమోదు చేసియున్నారని తెలిపారు. డాక్టర్ సురేష్‌బాబు మాట్లాడుతూ 2016లో ఎన్‌టిఆర్ గృహ నిర్మాణంలో అవకతవతకల విషయంలో నిలదీయగా అధికారపార్టీ మాపై దాడి చేసి తిరిగి మాపైనే ఎస్‌సి, ఎస్‌టి అట్రాసిటీ కేసు బనాయించారని తెలిపారు. రంగయ్య అరెస్ట్ విషయంలో ఎఫ్ఐఆర్ అయ్యిందేగాని వాటిపై సమగ్ర విచారణ చేసిన తరువాత కేసు రెఫర్ చేయాలో, అరెస్ట్ చేయాలో నిర్ణయిస్తామని అప్పటివరకు అరెస్ట్ చేయలేమన్నారు. అనంతరం రంగయ్యపై తప్పుడు కేసు పెట్టిన ఆర్అండ్‌బి ఏ.ఈ. క్రిష్ణానాయక్‌పై తగు చర్యలు తీసుకొని కోరారు. ఈ కార్యక్రమంలో వై.ఎస్.ఆర్. కాంగ్రెస్ పార్టీ, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

సమస్యలపై జనం నిలదీత



ప్రజాశక్తి-శాంతిపురం
ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఐదో విడత జన్మభూమి–మా ఊరు కార్యక్రమం మండలంలో స్థానిక తెలుగుదేశం పార్టీ నేతలు అట్టహాసంగా ప్రారంభించగా, మండల పరిధిలోని సొన్నేగానిపల్లిలో ఈ కార్యక్రమం ఉదయం సబ్‌కలెక్టర్ వెట్రిశెల్వి, ఎంఎల్‌సి గౌనివారి శ్రీనివాసులు, రెస్కో అధ్యక్షులు పిఎస్.మునిరత్నం, సిడిసిఎంఎస్ అధ్యక్షులు నడింపల్లి శ్యామరాజులు లాంచనంగా ప్రారంభించారు. అధికారులు తమ శాఖలవారీగా నివేదికలను చదివి వినిపిస్తుండగా జనం వాటిపై అభ్యంతరాలు , నిరసనలను వ్యక్తం చేశారు. సొన్నేగాపల్లి, ఎంకేపురం, మఠం గ్రామాపంచాయతీల్లో నేతలు జడ్‌పిటిసి శకుంతలా శ్రీనివాస్, ఎంపిపి పుష్పానారాయణస్వామి, రెస్కో సభ్యులు, ఎఎంసి సభ్యులు, సర్పంచులు, ఎంపిటిసిలు , అధికారులు పాల్గొన్నారు.

రెవెన్యూశాఖను చుట్టుముట్టిన గ్రామస్తులు

ప్రజాశక్తి-గుడిపల్లి
గుడిపల్లి మండలంలోని చెట్టిపల్లి గ్రామపంచాయతీలో నిర్వహించిన ఐదో జన్మభూమి కార్యక్రమంలో గోవిందపల్లి గ్రామస్తులు రెవెన్యూశాఖను చుట్టుముట్టారు. గత రెండు జన్మభూమిల్లో శ్మశానానికి దారి కల్పించాలని అధికారులకు, నాయకులకు విన్నవించినా సమస్యను పరిష్కరించలేదని వాపోయారు. సభలు నిర్వహించడంలో ఉన్న శ్రద్ధ సమస్యల పరిష్కారించడంలో ఉండాలన్నారు. అదేవిధంగా చెట్టిపల్లి దళిత కుటుంబాలకు ఇళ్ళ స్థలాలు లేక ఎన్‌టిఆర్ గృహాలు మంజూరైనా కట్టుకోలేకపోతున్నట్టు వాపోయారు. తక్షణమే తమకు ఇళ్ళ స్థలాలు ఏర్పాటు చేయాలని సిఎం వ్యక్తిగత కార్యదర్శి మనోహర్‌కు అర్జీ ఇచ్చారు. మొత్తానికి జన్మభూమి సభలు ఉపన్యాశాలకే పరిమితం కావడం కొసమెరుపు. ఈ కార్యక్రమంలో రెస్కో ఛైర్మన్ పిఎస్.మునిరత్నం, జడ్‌పిటిసి బేటప్ప, ఎంపిపి మునిరాజు, ఎంపిడిఓ బాబురావు, తహశీల్దారు ఆనందకుమార్, టిడిపి మండల అధ్యక్షులు హేమాంబర్‌గౌడు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-పలమనేరు:
మున్సిపాలిటీ పరిధిలో జరుగుతున్న 5 విడత జన్మభూమి కార్యక్రమం కూడా గతంలో జరిగిన జన్మభూమి లాగే ప్రభుత్వ పథకాలు ఏకరవు పెడుతూ అర్జీలు స్వీకరించే కార్యక్రమంగానే జరుగుతుందని సిపియం చిత్తూరుజిల్లా కార్యదర్శివర్గసభ్యులు హంగేరి ఓబులరాజు విమర్శించారు.మంగళవారం మున్సిపాలిటీ పరిధిలో ప్రారంభం అయిన 1,2,3 వార్డులలో జన్మభూమి కార్యక్రమం లో పాల్గొని సమస్యలపై అధికారులను ప్రశ్నించారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత నాలుగు జన్మభూమిలలో ఇచ్చిన అర్జీల సంగతి ఏమైయిందని నిలదీశారు. ఎన్టీఆర్ సుజల స్రవంతి పథకం కింద మినరల్ వాటర్ ప్లాంట్‌ను ఏర్పాటుచేయాలని,దోమల నివారణకు నిత్యం పాగింగ్ చర్యలు చేపట్టాలని తదితర డిమాండ్‌లతో అధికారులను ప్రశ్నించటం జరిగిందని తెలిపారు.

మా సమస్యలను ప్రస్తావించినందుకే బయటకు నెట్టుతారా..

గొబ్బిళ్ళకోటూరు వాసురాలు భూలక్ష్మీ ఆవేదన



ప్రజాశక్తి-పలమనేరు:
జన్మభూమి కార్యక్రమంలో సమస్యలను ప్రస్తావించేందుకు వెళ్ళిన మూడో వార్డులోని గొబ్బిళ్ళ మేము రాళ్ళను కొట్టుకుని ఇదే ప్రాంతంలో 40 సంవత్సరాలుగా జీవిస్తున్నాము. ఒకే ఇంటిలో ఆరుగురు జీవనం సాగిస్తున్నామని, ఇంటి స్థలం కేటాయించాలని అధికారులను కోరాడు. గత జన్మభూమిలో కూడా అర్జీలు ఇచ్చినా మాకు న్యాయం జరగలేదని వాపోయాడు. దీంతో అధికారులు మహిళాకానిస్టేబుల్ తో బయటకు నెట్టి వేశారని ప్రజాశక్తితో చెప్పి వాపోయారు. ఇలాంటి ఘటనలు చూస్తే ప్రజలకు న్యాయం చేయాలనే ఉద్దేశం అధికారుల్లోనూ, రాజకీయనాయకుల్లోనూ లేదని స్పష్టంగా కన్పిస్తుంది.

ప్రజల సంక్షేమమే ప్రభుత్వ విధానం

పెద్దపంజాణి: ప్రజల సంక్షేమమే ప్రభుత్వ విధానమని, పథకాలను పేదలకు చేరుస్తున్న ఘటన తెలుగుదేశం ప్రభుత్వానికి దక్కుతుందని జడ్‌పిటిసి సులోచనా శంకర్ అన్నారు. జన్మభూమి–మా ఊరు కార్యక్రమంలో భాగంగా మంగళవారం శంకరాయులపేట, శివాడి, రెడ్డిగుంట, ముదరంపల్లి గ్రామాల్లో పర్యటించారు. . ఈ కార్యక్రమంలో తెలుగుయువత జిల్లా ప్రధానకార్యదర్శి భానుప్రతాప్‌రెడ్డి, మండల టిడిపి నాయకులు రామక్రిష్ణ, ఎస్ఆర్‌పేట సర్పంచి హరి, తహశీల్దారు సురేంద్ర, సుధాకర్ ప్రభుత్వశాఖల అధికారులు పాల్గొన్నారు.
ఫొటోరైటాప్: శివాడి జన్మభూమి కార్యక్రమంలో మాట్లాడుతున్న జడ్‌పిటిసి సులోచన.


సంక్రాంతి కానుకల పంపిణీ

రామకుప్పం: మండలంలోని పంద్యామడుగు గ్రామంలో మంగళవారం చంద్రన్న కానుకలను జన్మభూమి కార్యక్రమం సందర్భంగా అధికారులు, ప్రజాప్రతినిధులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేదలందరూ సంతోషంగా పండుగ జరుపుకోవాలనే ద్యేయంతో ప్రభుత్వం చంద్రన్నకానులను అందించడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో ఆంజనేయరెడ్డి, మునస్వామి, చిన్నిక్రిష్ణ, చలపతి, శ్రీనివాసులురెడ్డి, హంసమ్మ, టివి.రవి, నందారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వాలు దళితుల హత్యలను ఆపాలి

పాల్పడిన వారిపై కఠిణశిక్ష విధించాలి
దళితసంఘాల డిమాండ్

పెద్దపంజాణి: దేశవ్యాప్తంగా దళితులపై దాడులకు పాల్పడుతున్న వారిపై కేంద్ర, రాష్ట్రప్రభుత్వాలు కఠిణంగా శిక్షించాలని బహుజనహక్కుల సంఘం జిల్లా అధ్యక్షులు, మాలమహానాడు మండల అధ్యక్షులు నారాయణ, మంజునాథ్‌లు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా మండల డిప్యూటీ తహశీల్దారుకు వినతిపత్రాన్ని ఇచ్చారు. అనంతరం వారు మాట్లాడుతూ గత రెండు సంవత్సరాలుగా మతోన్మాదులు ఆర్ఎస్ఎస్, భజరంగదళ్ వంటి సంఘాల నేతృత్వంలో కులం, మతం అంటూ మానవత్వం మరిచి దళిత బహుజనులపై దేశంవ్యాప్తంగా దాడులకు పాల్పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం వారిపై ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదన్నారు. రాజ్యాంగంలోని ఎస్‌సి, ఎస్‌టి చట్టం జస్టిస్ పున్నయ్య కమిషన్ సిపార్సు మేరకు దళితులపై దాడులు చేస్తున్నవారిని కఠిణంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం కర్నూలు జిల్లా నక్కలదిన్నే గ్రామంలో పెత్తందారులు దళితులను గ్రామబహిష్కరణ చేసిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ


వినతిపత్రం ఇస్తున్న దళితసంఘ నాయకులు

కార్యక్రమంలో దళితసంఘాల నాయకులు మంజునాథ్, మాలమహానాడు జిల్లా కార్యదర్శి సుబ్రమణ్యం, హరి, తిప్పయ్య, శివయ్య, అమరనారాయణ, జయప్ప, చిన్నరెడ్డెప్ప పాల్గొన్నారు.

అక్రమ రవాణా అరికట్టేందుకు సహకరించండి

చంద్రగిరి
విలువైన జాతి సంపద ఎర్రచందనం అక్రమ రవాణా కాకుండా పరిరక్షించేందుకు ప్రజలు తమ వంతు సహాయ సహకారాలు అందించాలని టాస్క్‌ఫోర్స్ డిఆర్‌వొ దుర్గారాం పేర్కొన్నారు. ఎర్రచందనం అక్రమ రవాణా నిరోదక కార్యదళం ఐజి కాంతారావు ఆదేశాలమేరకు మంగళవారం కొటాల గ్రామంలో అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సందర్బంగా ఎర్రచంనదం – నీకు వందనం లఘు చిత్రాన్ని ప్రదర్శించారు. శేషాచల అటవీ ప్రాంత గ్రామాల్లో ఈ అవగాహన సదస్సును నిర్వహిస్తున్నామని ప్రజలు స్మగ్లర్ల సమాచారం తెలిస్తే తమకు తెలపాలన్నారు. ఈ కార్యక్రమంలో టాస్క్‌ఫోర్స్ అధికారులు శ్రీనివాసరావు, పాపారావు, సుబ్రమణ్యం, రమేష్ పాల్గొన్నారు.

సింగసముద్రంలో వ్యక్తి మృతి

రామకుప్పం: రామకుప్పం మండల సమీపంలోని తమిళనాడు సరిహద్దులో జరిగిన ప్రమాదంలో మండలానికి చెందిన ఓ వ్యక్తి మృతి చెందాడు. విశ్వసనీయ సమాచారం మేరకు.. సింగసముద్రం గ్రామానికి చెందిన పలువురు సమీపంలోని తమిళనాడు ప్రాంతంలో ఉన్న పొన్నియమ్మ గుడికి మంగళవారం ఆటోలో బయలుదేరి వెళ్ళారు. అయితే ప్రమాదవశాత్తు తమిళనాడు సరిహద్దులో ఆటో బోల్తా పడడంతో అందులో ప్రయాణికులందరూ తీవ్రంగా గాయపడ్డారు. వారిలో సింగసముద్రానికి చెందిన రాజప్ప కుమారుడు ఆంజప్ప(40)కు తీవ్ర రక్తగాయాలయ్యాయి. వెంటనే స్థానికులు ఆయన్ను ఆస్పత్రికి తరలిస్తుండగా మృతి చెందాడు. ఈ ఘటనతో గ్రామంలో తీవ్ర విషాదఛాయలు అలుముకున్నాయి. ఆకస్మికంగా మృత్యుపాలైన ఆంజప్ప కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని పలువురు కోరుతున్నారు.

కోడి పందెంరాయుళ్ల అరెస్టు

శాంతిపురం: మండల పరిధిలోని సంతూరుగ్రామం వద్ద కోడిపందెం నిర్వహిస్తున్న 11మందిని రాళ్ళబూదుగూరు పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుండి రెండుకోళ్ళు, రూ.4300 లను స్వాధీనం చేసుకున్నారు. బుధవారం కోర్టులో హాజరుపరుస్తామని ఎస్ఐ బి.వెంకటశివకుమార్ తెలిపారు.

5వ విడత జన్మభూమి-మా ఊరు

తిరుపతి (మంగళం)
రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జన్మభూమి–మా ఊరు ఐదో విడత తిరుపతి ఒకటో డివిజన్ అక్కారంపల్లి పంచాయతీ కార్యాలయంలో మంగళవారం ఎమ్మెల్యే సుగుణమ్మ ప్రారంభించారు. ఆమె మాట్లాడుతూ విలీనమైన అక్కారంపల్లి డివిజన్ అభివృద్ధికి రూ.9కోట్లు ఖర్చు చేశామని తెలిపారు. ఈ డివిజన్‌లో నూతనంగా 22 రేషన్‌కార్డులు మంజూరు చేశారన్నారు. కమిషనర్ హరికిరణ్ మాట్లాడుతూ తిరుపతిలో నివాసమున్న ఇళ్లులేని పేదలకు హెడ్‌కో నుంచి వంద కోట్లు రుణం తీసుకుని ఇళ్ల నిర్మాణం పూర్తి చేస్తున్నామన్నారు. అర్బన్ తహశీల్దార్ చంద్రమోహన్, సుధారాణి, ఆశాలత, దంపూరి, తుమ్మల గుణశేఖర్‌నాయుదు తదితరులు పాల్గొన్నారు.

మౌలిక సదుపాయాలు కల్పించండి:
కార్పొరేషన్‌లో విలీనమైన పంచాయతీ ప్రజలకు పన్నుశాతం తగ్గించాలని సిపిఎం నగర కార్యదర్శి టి సుబ్రమణ్యం అధికారులను కోరారు. తిమ్మినాయుడుపాళెంలో మౌలిక సదుపాయాలను కల్పించాలని, నగరంలోని తోపుడు బండ్లు, షేర్ ఆటోలపై ఆంక్షలు ఎత్తివేయాలని లక్ష్మయ్య, సుజాత డిమాండ్ చేశారు.

ప్రాంగణ ఎంపికలో అన్నమాచార్య విద్యార్థులు

తిరుపతి (మంగళం)
తిరుపతి – కరకంబాడి రోడ్డులోని అన్నమాచార్య ఇంజినీరింగ్ కళాశాల్లో ప్రముఖ ఐటి సంస్థ ఐబిఎం చేపట్టిన ప్రాంగణ ఎంపికలో కళాశాల విద్యార్థులు సత్తా చాటారని హెచ్ఆర్ శ్వేత తెలిపారు. ప్రస్తుత పోటీ ప్రపంచంలో అనేక కంపెనీలల్లో అన్నమాచార్య విద్యార్థులు ఉద్యోగాలు పొందడం హర్షించదగ్గ విషయమని కళాశాల ప్రిన్సిపాల్ నాథముని రెడ్డి అన్నారు. ఎంపికైన కె.దీప, వి.మౌనిక, పి. సువత్సల, ఎ. హరిత, ఎం. ఉషాదేవి, ఎం.వి సాయిచందన, ఎస్ దీప్తి, ఇ రాహిలను కళాశాల ఛైర్మన్ గంగిరెడ్డి, డైరెక్టర్ అభిషేక్‌రెడ్డిలు ప్రత్యేకంగా అభినందించారు.

ప్రజాశక్తి
www.prajasakti.com
చిత్తూరు
బుధవారం 3
జనవరి 2018

నేడు సావిత్రిభాయి పూలే జయంతి

ప్రజాశక్తి-తిరుపతి సిటి

'మహిళల చదువు సమాజానికి వెలుగు' అని సామాజిక విప్లవకారిణి సావిత్రిబాయి పూలే నమ్మారు.. నమ్మడమే కాదు ఆచరించారు.. చదువే మహిళలను ఉన్నత స్థానాల్లో నిలుపుతుందని, పురుషాంహంకార సమాజంలో వారికి విద్యే బలమైన భరోసా అని భావించి మహిళలకు విద్యాదానం చేసిన వీరవనిత. భర్త సహకారంతో కట్టుబాట్లను ఎదిరించి చదువుకుని, తొలి మహిళా ఉపాధ్యాయురాలిగా చరిత్రలో నిలిచిపోయారు. సావిత్రిభాయి పూలే జయంతి పురస్కరించుకుని 'ప్రజాశక్తి' ప్రత్యేక కథనం.

ఆదర్శ మూర్తి సావిత్రిభాయి పూలె. ఆమె పేరు వినబడితే కోటానుకోట్ల శాంతి కపోతాలు రెక్కలు విప్పార్చి ఆకాశంలోకి ఎగిరిపోతున్న అనుభూతి కలుగుతుంది. ఆమె స్మృతి మదిలో మెదిలితే సంకెళ్లు తెగుతున్న స్వేచ్ఛా రాగం ఒక అమృతగానమై వినిపిస్తుంది. ఆమె చిత్తరువు ముందు నిలబడితే సగం ఆకాశం నేల మీదికి వంగి భూమి చుబుకాన్ని ముద్దాడినట్లు, భూమి బంధనాలను తెగతెంచుకుని ఆకాశంలోకి జెండాలా ఎగిరినట్లు , ఒక విముక్తి దృశ్యం కనులముందు కదలాడుతుంది. ఆమె సావిత్రాభాయి పూలె. 1831 జనవరి 3న మహారాష్ట్రలోని సతారా జిల్లా, ఖండాలా తాలుకాలో, నైగావ్ గ్రామంలో దళిత కుటుంబంలో జన్మించారు. 1840లో మహాత్మా జ్యోతిరావ్ పూలేతో జీవితాన్ని పంచుకున్నారు. ఆయన ప్రోద్భలంతో 1841లో విద్యాభ్యాస్యం ఆరంభించారు. అందుకు కుటుంబ సభ్యుల నుంచి వ్యతిరేకత ఎదురైనా ధైర్యంగా నిలబడటమే కాదు, జ్యోతిబాయి పూలే మొదలుపెట్టిన సాంఘిక, విద్యాభివృద్ధి కార్యక్రమాల్లో చురుకైన పాత్ర పోషించారు. ఆమె అందించిన ఫలాల ఫలితంగా నేడు దేశంలో కోట్లాది మంది మహిళలు విద్యను అభ్యసించి అనేక రంగాల్లో ఉన్నత స్థానాల్లో ఉంటున్నారు. మహిళకు విద్య నేర్పించడం వల్ల నేడు రాజకీయాల్లో, పోలీసు విభాగంలో, విద్యారంగంలో, పారిశ్రామిక రంగంలో, చట్టసభల్లో, చివరకు దేశాన్ని అహర్నిశలు పహార కాసే ఆర్మి వంటి విభాగాల్లో సైతం పురుషులకు ఏమాత్రం తీసుపోకుండా మహిళలు రాణిస్తున్నారు. పదో తరగతి పరీక్షల నుంచి ఉన్నత విద్య ఫలితాలు వరకు ప్రతి పరీక్షల్లోనూ మహిళలు అధికశాతం ఉత్తీర్ణత సాధిస్తూ మహిళాలోకానికి మరెంతో వన్నెతెస్తున్నారు. చిత్తూరు జిల్లాలో సైతం మహిళల అక్షరాస్యత గణనీయంగానే ఉంది. పురుషులకు దాదాపు సమానంగా 63.28 శాతం మహిళా విద్యాకుసుమాలు వికసించాయి. పురుషుల అక్షరాస్యత 71.53 శాతం. అయితే మహిళలల అక్షరాస్యతను ఎక్కువగా చూపిస్తున్న గణంకాలే ఉన్నాయన్న విమర్శలను కొట్టిపారేయలేము. కేవలం పొదుపు సంఘాలలో సంతకం చేయడం మాత్రమే నేర్చుకున్న మహిళలు సైతం ప్రభుత్వం దృష్టిలో అక్షరాస్యులే కావడం గమనార్హం.



మహిళల చదువే సమాజానికి వెలుగు

3న మహిళా ఉపాధ్యాయురాళ్ల దినోత్సవం జరుపుకోవాలి



150 సంవత్సరాల క్రితమే మహిళల అభివృద్ధికి కృషి చేసిన వీరవనిత సావిత్రిబాయి పూలే. ఆ కాలంలోనే బ్రాహ్మణ స్త్రీలల్లో వితంతువులైన వారు వివిధ కారణాల వల్ల గర్భవతులై సమాజానికి భయపడి ఆత్మహత్యలు చేసుకుని చనిపోతుంటే వారిలో చైతన్యం నింపి, సొంతంగా ఆశ్రమం నిర్మించి వారికి పురుడు పోసి, ఆ బిడ్డలను అదే ఆశ్రమంలో పెంచి పోషించిన గొప్ప మానవతామూర్తి. మహిళలు చదువుకుంటేనే అభివృద్ధి చెందగలరని భావించి అప్పటి కట్టుబాట్లను ఎదిరించి స్త్రీలకు చదువు చెప్పిన త్యాగమూర్తి. భర్త ప్రోత్సహంతో తాను చదువుకుని మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలిగా అవతరించింది. ఆమె సేవలు నిరంతరం సాగేవి. జీవితం చివరి వరకు మహిళల అభివృద్ధి కోసం పాటుపడింది. మహిళల్లో చైతన్యం నింపేందుకు అనేక కవితలు, రచనలు సైతం నిర్వహించింది. అలాంటి ఆమె జన్మదినం జనవరి 3న మహిళా ఉపాధ్యాయురాళ్ల దినోత్సవంగా ప్రభుత్వం గుర్తించి, జరుపుకోవాలి.

-నిర్మల, యుటిఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి, తిరుపతి.

మహిళల చదువుకు ఆమె నాంది

నేటి ఆధునిక సమాజంలో పురుషులతో సమానంగా మహిళలు రాణిస్తున్నారంటే సావిత్రిబాయి పూలే లాంటి త్యాగమూర్తుల ఫలమే. మహిళలు చదువుకోవాలనే ఆమె తపన, అప్పుడు ఆమె చేసిన కృషి వల్లే నేడు ఎంతో మంది మహిళలు ఉన్నత చదువులు చదువుకుని రాణిస్తున్నారు. ప్రతి రంగంలోనూ నేడు మహిళలు తమకంటే ప్రత్యేక స్థానాన్ని నిలుపుకొంటున్నారు. భర్త ప్రోత్సాహంతో సావిత్రిబాయి పూలే చదువుకుని, ఎంతోమంది మహిళలకు విద్యను అందించింది. ఇల్లాలు చదువు ఇంటికి వెలుగు అనే విషయాన్ని ఆమె ఆనాడే గ్రహించింది. ఆమెను ఆదర్శంగా తీసుకుని ప్రతి మహిళా సమాజాభివృద్ధి కృషి చేయాలి.



-ఎం.సుగుణమ్మ, శాసనసభ్యురాలు, తిరుపతి.

సమాజాన్ని సంస్కరించారు



భారతదేశంలో సమసమాజం నిర్మించడం కోసం, పురాతన మూఢ నమ్మకాలను వమ్ముచేస్తూ పోరాటాలు సాగించిన ఘన చరిత్ర కలిగిన వీర వనిత సావిత్రిభాయి పూలే. పద్దెనిమిది సంవత్సరాల వయస్సులోనే దేశంలోనే మొదటి పాఠశాలను స్థాపించారు. వారి జీవితకాలంలో దాదాపుగా దేశంలో 52 పాఠశాలలను స్థాపించి, పలువురికి ఆదర్శంగా నిలిచారు. 1849 సంవత్సరంలో జోతిరావు పూలే దంపతులు గృహ బహిష్కారానికి గురయ్యారు. అయినా పట్టుదలతో సమాజ మార్పు కోసం పోరాటాలు చేశారు. పూలేతో కలిసి 'సత్యశోధక్ సమాజ్'ను ప్రారంభించి, బాల్య వివాహాలకు, మూఢ నమ్మకాలకు, సతీసహగమనానికి వ్యతిరేకంగా పోరాటాలు సాగించిన వీర వనిత. ప్రస్తుతం బాలికలు, స్త్రీలు ఆమెను ఆదర్శంగా తీసుకొని ఉన్నత రంగాలలో రాణించాలి.


- రిజిస్ట్రార్ ఆచార్య ఆర్‌కె. అనురాధ

సమాజాభివృద్ధికి యువత నడుంబిగించాలి



సావిత్రిభాయి పూలే లాంటి మహనీయురాలి త్యాగాల ఫలితంగా మహిళలు నేడు వంటిళ్లను వదిలి విద్యాకుసుమాలుగా వికసిస్తున్నారు. నాలాంటి ఎంతో మంది అడవారు ఉన్నత చదువులుసైతం పూర్తి చేస్తున్నారు. కానీ ఇప్పటికి పురుషాధిక్య ప్రపంచంలో మహిళలకు సరైన ఆదారణ కరువవుతుంది. పాలకుల అనాలోచిత నిర్ణయాలు వల్ల ఇప్పటికి ఇబ్బందులు పడుతూనే ఉన్నారు. ఆధునిక ప్రపంచంలో కూడా మహిళా బిల్లు సైతం దశబ్దాల తరబడి చట్టసభల్లో పెండింగ్‌లోనే ఉంటోంది. సావిత్రిభాయి వంటి మహనీయులరాల సేవలను ప్రతి మహిళా తప్పనిసరిగా గుర్తుంచుకోవాలి.

-ఎన్ఎస్.కావ్య, పార్మా-డి, ఫైనల్ఈయర్ విద్యార్థిని, తిరుపతి.





యువతకు ఆమె దిక్సూచి

నాలుగు గోడలు వదిలి విద్యనభ్యసించి ఉన్నత శిఖరాలకు చేరుకుంటున్న నేటి యువతులకు సావిత్రిభాయి పూలే ఓ దిక్సూచి. ఇంటికి దీపం ఇల్లాలు, ఇల్లాలి చదువుకు ఇంటికి వెలుగు అనే నినాదంతో మహిళా లోకం విద్యారంగంలో విరాజిల్లుతోంది. సావిత్రిభాయి చూపిన తెగువ నేటి మాలాంటి మహిళలు ఎంతో మంది ఉన్నత విద్యను అభ్యసించి అభివృద్ధి దిశగా పయనిస్తున్నారు.

-కె.గీతాంజలి, ఫార్మా-డి ఫైనల్ ఇయర్ విద్యార్థిని, తిరుపతి.

సామాజిక సంఘ సంస్కర్త



యంత్ర నార్యంతు వ్రూజ్యంతే రవంతే తత్ర దేవ అన్న సంస్కృత శ్లోకాన్ని తనలో ఇనుమండింప జేసుకుని తన వంతుగా సమాజంలోని మహిళలకు మంచి చేయాలని భావించి ఆ దిశగా నడుంబిగించిన ధీరాశాలి. నాటి పెత్తందారులను ఎదిరించి వితంతువుల ప్రాణాలు కాపాడింది. అనేక మంది అనాధలను చేరదీసి వారికి దేవుడిచ్చిన తల్లైంది. మహరాష్ట్రాన్ని గడగడలాండించిన భయంకరమైన ప్లేగువ్యాధి బాధితులను కాపాడేందుకు, తన ప్రాణాలను సైతం లెక్కచేయకుండా వారికి సపర్యలు చేసి, చివరికి అదే వ్యాధిత్తో కనుమూసిన నిస్వార్ధసేవకురాలు సావిత్రిభాయి.

-డాక్టరు పెన్నా కృష్ణప్రశాంతి, ప్రముఖ వైద్యురాలు, తిరుపతి.

మహిళలకు ఆదర్శప్రాయులు

మనదేశంలోని మహిళలకు ఆదర్శప్రాయులు సావిత్రిభాయి పూలే. మహిళలకోసం ప్రత్యేకంగా పాఠశాలను స్థాపించిన ఘనత కూడా ఆమెదే. కులమతాలకు అతీతంగా సమాజాన్ని మార్చాలని, స్త్రీలకు విద్యను అందించడం ద్వారా సాధ్యమవుతుందని ప్రోత్సహించారు. కుల వ్యవస్థకు, శూద్ర వ్యవస్థకు, మహిళల హక్కుల కోసం పోరాటాలను చేశారు. బ్రాహ్మణ వర్గాల సాంప్రదాయాలను, ఆధిపత్య వర్గాలను ధిక్కరించి భారతదేశంలో మొట్టమొదటి ఉపాధ్యాయురాలుగా పాఠశాలలను ప్రారంభించారు. ఆమె నేటి తరాల మహిళలందరికి ఆదర్శప్రాయురాలు.



- వీసీ ఆచార్య దుర్గాభవాని

విద్యతోనే స్త్రీ విముక్తి

విద్య ద్వారానే స్త్రీల అన్ని సమస్యలకు విముక్తి లభిస్తుంది. సమాజంలో పురుషులతో సమానంగా కూర్చోబెడుతుంది. స్త్రీ విద్య ద్వారానే విముక్తి నినాదంతో ముందుకెళ్లిన సావిత్రీ భాయి పూలేను నేటి తరం మహిళలు ఆదర్శంగా తీసుకోవాలి మహిళ అబల కాదు సబలని నిరూపించాలన్నా.. తన కాళ్లపై తాను నిలబడాలన్నా విద్య ఒక్కటే మార్గం. చైతన్యవంతమైన మహిళ సమాజానికి వెలుగని గుర్తు పెట్టుకోవాలి.



-డాక్టర్ ప్రమీలమ్మ, స్టెప్స్ స్వచ్ఛంద సంస్థ నిర్వాహకురాలు, ప్రముఖ గైనకాలజిస్టు

దుస్తులు పంపిణీ



సమావేశంలో వందవాసి నాగరాజు

ప్రజాశక్తి-రేణిగుంట

మండలంలోని బిసీ హాస్టల్ విద్యార్థులకు మంగళవారం రూ.30వేలు విలువు చేసే బట్టల పంపిణీ కార్యక్రమం జయభారతి చేతుల మీదుగా చేపట్టారు. హాస్టల్‌లోని 107మంది విద్యార్థులకు ఉచితంగా బట్టలు పంపిణీ చేయడం సంతోషంగా ఉందని, విద్యార్థులు మరింత బాగా చదివి రాణించాలని, విద్యార్థులకు అండగా తాము ఉంటామని తెలిపారు.అలాగే చిత్తూరు జిల్లా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి వందవాసి నాగరాజు మాట్లాడుతూ బయట జిల్లాల నుంచి ఇక్కడికి వచ్చి క్రమశిక్షణగా మెలగడం, చదువు పట్ల శ్రద్ధ ఉండటం చాలా మంచిదన్నారు. పేద విద్యార్థులకు బట్టలు పంపిణీ చేసిన జయభారతికి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో హాస్టల్ వార్డన్ సురేష్, ఒ వెంకటరమణా, జబ్బార్, కాలేశ్వర్ రావు, కే హరినాథ్, నరిసింహరెడ్డి,ప్రజా నాట్యమండలి జిల్లా కార్యదర్శి సెల్వరాజ్ పాటలు పాడి ఆలాపించారు.

సైకిల్ యాత్రను ప్రారంభించిన సివిఎస్‌ఒ



ప్రజాశక్తి-తిరుపతి సిటి

తిరుపతి ఆర్‌సి రోడ్డుకు చెందిన యశ్వంత్‌కుమార్ తిరుపతి నుంచి కాశ్మీర్‌కు చేపట్టిన సైకిల్ యాత్రను టిటిడి సివిఎస్‌వో రవికృష్ణ మంగళవారం ప్రారంభించారు. స్థానిక టౌన్‌క్లబ్ సర్కిల్ వద్ద మంగళవారం సాయంత్రం ప్రారంభమైన సైకిల్ యాత్రను ప్రారంభించిన ఆయన మాట్లాడుతూ 'ఫెడల్ ఫర్ న్యూ ఎకో ప్రెండ్లీ ఇండియన్' అనే నినాదంతో తిరుపతి నుంచి 3 వేల కిలోమీటర్లు సైకిల్‌పై కాశ్మీర్‌కు వెళ్లడం ఆషామాషీ విషయం కాదన్నారు. యువత ఇలాంటి కార్యక్రమాలు చేయడాన్ని ఆయన కొనియడారు. సైకిల్ యాత్ర చేస్తున్న యశ్వంత్‌కుమార్‌కు ఎస్‌బి సైకిల్ షోరూం నిర్వహకులు కొత్త సైకిల్‌ను స్పాన్సర్ చేయడంతో వారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో వినోద్‌కుమార్, రామిరెడ్డి, శంకరరావు, తదితరులు పాల్గొన్నారు.

టిటిడి ఎస్‌డబ్ల్యుఎఫ్ డైరీ, క్యాలెండర్ ఆవిష్కరణ



ప్రజాశక్తి- తిరుపతి సిటీ ప్రతినిధి

టిటిడి స్టాఫ్ అండ్ వర్కర్స్ యునైటెడ్ ఫ్రంట్ (ఎస్‌డబ్ల్యుఎఫ్) ఆధ్వర్యంలో ముద్రించిన 2018 నూతన సంవత్సర డైరీ, క్యాలెండర్‌ను టిటిడి ఉన్నతాధికారులు మంగళవారం ఆవిష్కరించారు. డైరీని టిటిడి ఈవో అనిల్‌కుమార్ సింఘాల్ ఆయన ఛాంబర్‌లో ఆవిష్కరించారు. క్యాలెండర్‌ను జేఈవో పోలా భాస్కర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఈవో, జేఈవో లు మాట్లాడుతూ డైరీలో టిటిడి సేవలతో పాటు, అధికారుల ఫోన్ నెంబర్లు, ఉద్యోగుల సర్వీస్ రూల్స్ అన్నింటినీ ముద్రించి ఉద్యోగులకు ఎంతో ఉపయోగకరంగా తీర్చిదిద్దిన ఎస్‌డబ్ల్యుఎఫ్ యూనియన్ నాయకులను అభినందించారు. క్యాలెండర్ సైతం ఎంతో అందంగా, ఆకర్షణీయంగా రూపుదిద్దడంపై హర్షం వ్యక్తం చేశారు. ఎస్‌డబ్ల్యుఎఫ్ అధ్యక్ష, కార్యదర్శులు మల్లారపు నాగార్జున, గోల్కొండ వెంకటేశం మాట్లాడుతూ 15 ఏళ్లుగా తమ యూనియన్ క్యాలెండర్, డైరీని ముద్రిస్తున్నట్లు తెలిపారు. డైరీ ఉద్యోగులకు కరదీపికగా ఉంటోందని వెల్లడించారు. ఉద్యోగ, కార్మికుల శ్రేయస్సే ధ్యేయంగా తమ యూనియన్ పనిచేస్తోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆ యూనియన్ నాయకులు మునిరాజ, నాగరత్నం, పద్మనాభం, హనుమంతరెడ్డి, దస్తగిరి, గుణశేఖర్, రామన్, మోహన్‌మూర్తి, హరినాథ్, రవికుమార్, రెడ్డెప్ప, శ్రీలక్ష్మీ, శకుంతల పాల్గొన్నారు.



వైఎస్ జగన్ సంకల్ప యాత్ర దృశ్యాలు



ప్రజలకు అభివాదం చేస్తూ...






జన సందోహం మధ్యలో...



అభిమానులతో సెల్ఫీ...



అర్జీ స్వీకరిస్తూ...



విద్యార్థులతో కరచాలనం...

4న గణిత ఉపాధ్యాయుల సదస్సు

ప్రజాశక్తి-చిత్తూరు అర్బన్

ఎపి సాంకేతిక మండలి అమరావతి, జిల్లా విద్యాశాఖ సంయుక్త ఆధ్వర్యంలో గణిత దినోత్సవాన్ని ఈనెల 4వ తేదీ తిరుపతిలోని ఎస్‌వి యూనివర్సిటీ క్యాంపస్ స్కూల్ నందు నిర్వహించనున్నట్లు జిల్లా విద్యాశాఖాధికారి పాండురంగస్వామి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. 'గణితం-మానవ జీవం' అనే అంశంపై ప్రొఫెసర్ రంగనాయకులు, 'వేదం-గణితం'పై సులోచన, అబాకస్ పరిచయం ధరణి అబాకస్ తిరుపతి, గణిత అవ్టావధానం-అరుణ్‌శివప్రసాద్, విద్యార్థులకు గణితంపై ఎగ్జిబిషన్ ఉంటుందని పేర్కొన్నారు. వివరాలకు జిల్లా సైన్సు సమన్వయ కర్త నీలకంఠయ్య 8886026275 ఫోన్ నంబర్‌ను సంప్రదించాలని కోరారు.

నేడు మహిళా దినోత్సవ సమావేశం

ప్రజాశక్తి-యాదమరి

మండలంలోని ఉన్నత పాఠశాలలో మహిళా దినోత్సవం సందర్భంగా మహిళా ఉపాధ్యాయులకు సన్మానం ఉంటుందని ఉపాధ్యాయులు హరిక్రిష్ణరెడ్డి, కనకాచ్చారి తెలిపారు. ఈ సమావేశం మధ్యాహ్నం 3 గంటలకు ఉంటుందని మండలంలోని మహిళా ఉపాధ్యాయులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

ఇపిఆర్‌డిలకు శిక్షణ తరగతులు

ప్రజాశక్తి-తిరుపతి రూరల్

మండలంలోని పుదిపట్ల గ్రామ పంచాయతీలో నేటి నుంచి ఐదు రోజుల పాటు ఇపిఆర్‌డి అవగాహన సదస్సు నిర్వహిస్తున్నట్లు డిఆర్‌పి షన్ముగరామ్ తెలిపారు. మంగళవారం పుదిపట్ల గ్రామ పంచాయతీ కార్యాలయం నందు అవగాహన కార్యక్రమంలో వివిధ జిల్లాల నుంచి వచ్చిన అధికారులకు శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బడిరామక్రిష్ణయ్య, ఎంపిటిసి బడి సుధాయాదవ్, తదితరులు పాల్గొన్నారు.

సమావేశ భవనం పునః ప్రారంభం

ప్రజాశక్తి-చిత్తూరు అర్బన్

కలెక్టరేట్‌లోని వివేకానంద భవన్‌లో ఉన్న సమావేశ భవనం ఆధునీకరణ పనుల తరువాత మంగళవారం జిల్లా కలెక్టర్ ప్రద్యుమ్న పునఃప్రారంభించారు. కలెక్టరేట్ ప్రధాన భవనంలో ఉన్న ఈ సమావేశ మందిరంలో జిల్లా స్థాయి అధికారులు సమీక్షా సమావేశాలు నిర్వహిస్తుంటారు. ఆధునీకరణ పనుల తరువాత తిరిగి సమావేశ భవనాన్ని రెండు నెలల తరువాత అందుబాటులోకి తేనున్నారు.

జగన్‌ను కలిసిన బీసీ నాయకులు

ప్రజాశక్తి-బంగారుపాళ్యం

వైసిపి రాష్ట్ర అధ్యక్షుడు జగన్‌మోహన్‌రెడ్డిని ప్రజాసంకల్పయాత్రలో మండల బీసీ నాయకులు సురేంద్ర, క్రిష్ణమూర్తిలు కలిశారు. ఈ సందర్భంగా బిసిలకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని కోరినట్లు తెలిపారు. రాబోవు ఎన్నికల్లో వైసిపికి బిసిలు మద్దతు తెలిపి వైసిపిని గెలిపించుకుంటామన్నారు.

దళితుల శ్మశాన సరిహద్దు రాళ్లు తొలగింపు

ప్రజాశక్తి-బంగారుపాళ్యం

మండలంలోని ఈచనేరిపల్లి పంచాయతీ వంకరవారి పల్లి దళితవాడకు చెందిన శ్మశానాన్ని గత నెలలో రెవెన్యూ సిబ్బంది సర్వేచేసి సరిహద్దులను గుర్తించి హద్దు రాళ్లు ఏర్పాటు చేశారు. మంగళవారం గ్రామానికి చెందిన కొందరు వ్యక్తులు జయచంద్రారెడ్డి, అశోక్‌రెడ్డి, రామక్రిష్ణయ్య, దొరస్వామిలు రాళ్లను తొలగించినట్లు ఎస్‌ఐ నెట్టికంఠయ్యకు దళితులు ఫిర్యాదు చేశారు. దీంతో ఎస్‌ఐ సంఘటనా స్థలాన్ని పరిశీలించి న్యాయం చేస్తామని హామీ ఇచ్చినట్లు వారు తెలిపారు.



శ్మశాన రాళ్లు తొలగించిన దృశ్యం

ఒడిఎఫ్ ముసుగులో నిధులు స్వాహా

పాత మరుగుదొడ్లకే బిల్లులు చెల్లింపు
టిడిపి నాయకులే కాంట్రాక్టర్లు
లోపించిన అధికారుల పర్యవేక్షణ
నిర్మాణాలకు ముందే నాయకుల చేతికి నిధులు
అసలు లబ్ధిదారులకు మొండిచేయి

ప్రజాశక్తి-రామచంద్రాపురం

స్వచ్ఛభారత్ కార్యక్రమంలో భాగంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వంద శాతం బహిర్గత మలమూత్ర విసర్జన రహిత గ్రామాలుగా తీర్చిదిద్దేందుకు వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణాలకు పెద్ద ఎత్తున నిధులు మంజూరు చేశాయి. దీనికి ఒడిఎఫ్ అంటూ నాయకులు, అధికారులు నామకరణం చేశారు. ఈ ఒడిఎఫ్ ముసుగు కొందరి అధికారులకు, నాయకులకు కల్పవృక్షంగా అయింది. త్వరితగతిన మరుగుదొడ్లు చేపడుతాం అంటూ అధికారులు లక్షలాది రూపాయలను వాటి నిర్మాణాలకు ముందుగానే నాయకులకు అందజేశారు. గణేశ్వరపురం, సొరకాయలపాలెం, సిఎన్‌కండ్రిగ, ఎన్‌ఆర్ కమ్మపల్లి, నెట్టకుప్పం, వెంకట్రామాపురం పంచాయతీలకు లక్షలాది రూపాయల నిధులు చేరాయి. ఎనిమిది నెలలు పూర్తయినా మరుగుదొడ్ల నిర్మాణం పూర్తి స్థాయిలో కాలేదు. అయితే నాయకులకు అందజేసిన నిధులు రికవరీ చేయాలని ఐకెపి సిబ్బంది, వెలుగు కార్యాలయ సిబ్బందికి ఉన్నతాధికారులు ఆదేశాలు జారీ చేశారు. రికవరీ కోసం నాయకులతో మాట్లాడే ధైర్యం లేక వెలుగు సిబ్బందికి తిప్పలు తప్పడం లేదు. మరోవైపు చూస్తే అధికారులు, నాయకులే కాంట్రాక్టర్లు అయ్యి మసిపూసి మారేడు కాయ చేసినట్లు పాత మరుగుదొడ్లకు సున్నం కొట్టి పాత డోర్లను అమర్చి, మూలనపడి ఉన్న రేకులను పైకప్పులుగా ఏర్పాటు చేసి బిల్లులు స్వాహా చేయడం షరా మామూలైపోయింది. 23 పంచాయతీలను నాటికి 50 శాతం పాత మరుగుదొడ్లకే రూ.15 వేలను చెల్లించినట్లు రికార్డుల్లో నమోదు చేశారు. అయితే అధికారులు ఒడిఎఫ్ గ్రామాలుగా తీర్చిదిద్దాలనే ఉద్దేశంతో పెద్ద ఎత్తున నిధులు స్వాహా చేయడం వారి వంతైంది. మరుగుదొడ్ల నిర్మాణం మమ అనిపించేశారు. ఉన్నత స్థాయి అధికారుల పర్యవేక్షణ లోపంతోనే ఇలాంటి దుస్థితి ఏర్పడింది. ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేసి 23 పంచాయతీలలో మరుగుదొడ్లను పరిశీలించినట్లైతే అధికారులు, నాయకులు చేసిన బాగోతం వెలుగుచూస్తుంది.



పైకప్పు రేకులతో అమర్చి ఉన్న మరుగుదొడ్లు

ప్రజా సమస్యల పరిష్కారానికే 'జన్మభూమి-మా ఊరు'

మంత్రి అమరనాథరెడ్డి

ప్రజాశక్తి-పాకాల

ప్రభుత్వ అధికారులను గ్రామాల్లోకి పంపి ప్రజా సమస్యలను పరిష్కరించేందుకే ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు జన్మభూమి మా ఊరు కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారని రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి ఎన్.అమరనాథరెడ్డి పేర్కొన్నారు. మంగళవారం మండలంలోని గాదంకి గ్రామంలో జన్మభూమి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రజలు తమ సమస్యలను ధైర్యంగా అధికారులకు వివరించి పరిష్కరించుకోవాలన్నారు. మూడున్నర సంవత్సరాలుగా గాదంకి గ్రామంలోనే రూ.6 కోట్లతో సంక్షేమ అభివృద్ధి పనులు చేశామన్నారు. రూ.23 లక్షలతో సిసి రోడ్డును జన్మభూమి కార్యక్రమం ద్వారా ప్రారంభించడం గర్వకారణమన్నారు. బడుగు, బలహీన వర్గాలకు కార్పొరేషన్ ద్వారా ఈనెల 11వ తేదిన మండల కేంద్రాల్లో మెగా రుణమేళా నిర్వహించి పెద్దఎత్తున 23 వేల మందికి సబ్సిడీ రుణాలు పంపిణీ చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ ప్రద్యుమ్న, జెసి గిరీషా, సబ్ కలెక్టర్ నిషాంత్‌కుమార్, టిడిపి నాయకులు పాల్గొన్నారు.



చిత్తూరులో...పథకాలను వివరిస్తున్న ఎంఎల్‌ఎ సత్యప్రభ



పాకాలలో..చంద్రన్న కానుకలు అందిస్తున్న మంత్రి అమరనాథరెడ్డి

తవణంపల్లి: ప్రభుత్వం ప్రవేశపెట్టే సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని పూతలపట్టు నియోజకవర్గ టిడిపి ఇన్‌ఛార్జ్ లలితకుమారి అన్నారు. మంగళవారం ఎంపిపి సరళకుమారి ఆధ్వర్యంలో కారకంపల్లి, పల్లెచెరువు, వెంగంపల్లి పంచాయతీల్లో జన్మభూమి కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో వివిధ శాఖల ప్రభుత్వాధికారులు, టిడిపి నాయకులు పాల్గొన్నారు.

తిరుపతి రూరల్: 5వ విడత జన్మభూమి, మా ఊరు కార్యక్రమంలో ప్రజలు, అధికారులను నిలదీశారు. మంగళవారం పాతూరు, బ్రాహ్మణపట్టు, పానకం, వేమూరు, గ్రామాలలో ఆయా సర్పంచుల అధ్యక్షతన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆయా గ్రామాలలో ప్రజలు మరుగుదొడ్ల బిల్లులు, ఎన్‌టిఆర్ హౌసింగ్ బిల్లులు, రేషన్‌కార్డులు గురించి అధికారులను నిలదీశారు. అప్పటికప్పుడే వీటి గురించి ఎంపిడిఒ రవికుమార్ నాయుడు సమస్యలు పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. అనంతరం ప్రజలు సద్దుమణిగారు. కార్యక్రమంలో జడ్‌పిటిసి సుభాషిణి, బ్రాహ్మణపట్టు సర్పంచ్ మునిక్రిష్ణారెడ్డి, మెప్మా పీడీ ఎడి.జ్యోతి, తహశీల్దార్ రాజగోపాల్, పాల్గొన్నారు.

రామచంద్రాపురం: 9.30 గంటలకు ప్రారంభం కావాల్సిన జన్మభూమి, మా ఊరు కార్యక్రమం ఆదిలోనే హంసపాదు అను చందంగా మండలంలోని రావిల్లవారిపల్లె, కమ్మపల్లి, సొరకాయలపాలెం పంచాయతీలలో 11.30 గంటలకు ప్రారంభమైంది. ప్రజల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం జన్మభూమి, మా ఊరు కార్యక్రమాన్ని ఏర్పాటు చేసింది. అయితే అధికారులు తూతూ మంత్రంగా జన్మభూమిని మమ అనిపించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి బింధుమాధవి, ఆస్పత్రి అభివృద్ధి కమిటీ చైర్మన్ చిన్నబాబు, తహశీల్దార్ లోకేశ్వరి, హౌసింగ్ ఎఇ చంద్రయ్య, రాయల్‌చెరువు నీటి సంఘ అధ్యక్షుడు ఆనందనాయుడు, నీలకంఠ చౌదరి, తిరుమల రెడ్డి, టిడిపి నాయకులు బాబుయాదవ్ పాల్గొన్నారు.

చిత్తూరు అర్బన్: అర్హులందరికీ సంక్షేమ పథకాలను అందజేయాలనే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం జన్మభూమి-మా ఊరు కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఎంఎల్‌ఎ సత్యప్రభ అన్నారు. చిత్తూరు కార్పొరేషన్ పరిధిలోని మొదటి, రెండో డివిజన్లలో నిర్వహించిన జన్మభూమి సభల్లో ఆమె పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ హేమలత, డిప్యూటీ మేయర్ సుబ్రమణ్యం, కమిషనర్ బాలసుబ్రమణ్యం, టిడిపి నాయకులు వైవి రాజేశ్వరి, కఠారి ప్రవీణ్, మాపాక్షిమోహన్‌లతో పాటు కార్పొరేటర్లు పాల్గొన్నారు.

బంగారుపాళ్యం : ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలు తెలిపేందుకే జన్మభూమి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఎంపిపి సుచిత్ర అన్నారు. మంగళవారం మండలంలోని మంగళపల్లి, జిల్లేడుపల్లి, తుంబుగానిపల్లి, చీకూరుపల్లి పంచాయతీలో జన్మభూమి మండల ప్రత్యేకాధికారి నవీన్‌కుమార్ ఆధ్వర్యంలో జరిగింది. అనంతరం సంక్షేమ పథకాలు గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో మండలాధికారులు ఎంపిడిఒ దయానంద్, తహశీల్దార్ మురళి, ఎఇఒ సదాశివ, అనిల్‌కుమార్, ఎస్‌ఐ నెట్టికంఠయ్య, డాక్టర్ శెల్వరాజ్, సర్పంచులు మంజునాథ్, సుబ్రమణ్యం, ఎంపిటిసి భారతి, నాయకులు థామస్, జనార్దన్‌గౌడు పలువురు అధికారులు, నాయకులు పాల్గొన్నారు.


యాదమరి: జన్మభూమి గ్రామసభల్లో ప్రజా సమస్యలపై వచ్చే సమస్యలన్నింటిని పరిష్కరిస్తామని మండల ప్రత్యేకాధికారి జడ్‌పి సిఇఓ తుకారం అన్నారు. మంగళవారం మండలంలోని 155 కమ్మపల్లి, తెల్లరాళ్లపల్లి, బోధగుట్టపల్లి పంచాయతీల్లో జన్మభూమి మా ఊరు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నియోజవర్గ పరిశీలకు ఎంఎల్‌సి పోతుల సునిత పాల్గొన్నారు. కార్యక్రమంలో ఎంపిడిఒ పారిజాతం, తహశీల్దార్ రెడ్డప్ప, టిడిపినాయకులు వల్లేరు అమరనాథనాయుడు, మండల శాఖ అధికారులు, టిడిపి నాయకులు పాల్గొన్నారు.

చిత్తూరు అర్బన్: జన్మభూమి-మాఊరు సభలను విజయవంతం చేయాలని జెడ్‌పి ఛైర్‌పర్సన్ గీర్వాణి అన్నారు. మంగళవారం స్థానిక జిల్లా పరిషత్ సమావేశ మందిరంలోని తన ఛాంబర్‌లో జెడిసెల్లూరు, నియోజకవర్గ ప్రజా ప్రతినిధులు, జెడ్పీటీసీలు, ఎంపీపీలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా గీర్వాణి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం జన్మభూమి మాఊరు సభలను ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్నట్లు చెప్పారు. గ్రామీణ ప్రాంతాల్లో జరిగే సభలను విజయవంతం చేయాలన్నారు.

ఉత్తుత్తి సభలు వద్దు

రేషన్‌కార్డులు, ఇంటి పట్టాలు ఇవ్వండి
సిపిఎం చిత్తూరు జిల్లా కార్యదర్శి చల్లా వెంకటయ్య

ప్రచార ఆర్భాటాల కోసం జన్మభూమి-మాఊరు సభలను నిర్వహించకుండా ప్రజా సమస్యల పరిష్కారంపై దృష్టి సారించాలని, పేదలకు రేషన్‌కార్డులు, ఇంటి స్థలాలు మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని సిపిఎం చిత్తూరు జిల్లా కార్యదర్శి చల్లా వెంకటయ్య డిమాండ్ చేశారు. మంగళవారం స్థానిక సిపిఎం కార్యాలయంలో నగర కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వెంకటయ్య మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్న జన్మభూమి సభల్లో పేదల సమస్యల పరిష్కారం కోసం ప్రజా ప్రతినిధులు, అధికారులను నిలదీయాలని పిలుపునిచ్చారు. శాశ్వత తాగునీటి సమస్యకు పరిష్కారం చూపని జన్మభూమి సభల వల్ల జిల్లా ప్రజలకు ఒరిగేదేమీ లేదని జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు చైతన్య విమర్శించారు. జిల్లా ప్రభుత్వ ఆస్పత్రిలో రోగులకు అవసరమైన మందులు ఏర్పాటు చేయాలన్నారు. దోమల వృద్ధిని అరికట్టాలని, నగరంలో పారిశుధ్యం మెరుగుకు చర్యలు చేపట్టాలని, రోడ్ల విస్తరణ చేపట్టకుండా డివైడర్లు ఏర్పాటు చేయడంతో ట్రాఫిక్ సమస్యతో ప్రజలు ఇబ్బంది పడుతున్నారని, వీటిని ఎప్పుడు పరిష్కరిస్తారో చెప్పాలని నగర కార్యదర్శి ప్రసాద్ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ఈ సమావేశంలో నగర కమిటీ సభ్యులు సురేంద్ర, గణపతి, రమాదేవిలు పాల్గొన్నారు.



సిపిఎం నగర కమిటీ సమావేశంలో చల్లా వెంకటయ్య

జన్మభూమిలో సమస్యల ఏకరువు



మాట్లాడుతున్న నాయకులు

ప్రజాశక్తి-రేణిగుంట

మండలంలోని క్రిష్ణాపురం, ఎస్‌యు పురంలో మంగళవారం ఐదోవ విడత జన్మభూమి -మా ఊరు కార్యక్రమం ప్రారంభించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తెలుగుదేశం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ సిపాయి సుబ్రమణ్యం, జెడ్పీటీసి చెర్లోపల్లి లీలావతి, ఎంపిపి స్వాతి, వైస్ ఎంపిపి సుజాత , మండలాధ్యక్షుడు చిన్నారెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా సిపాయి సుబ్రమణ్యం మాట్లాడుతూ తెలుగుదేశం పాలనలోనే రాష్ట్రం పూర్తిగా అభివృద్ధి చెందుతుందన్నారు. అలాగే రోడ్లు, అన్ని రకాల ఫించన్లు, రేషన్, ఆధార్ తదితర అంశాల పై సమస్యలు ఉన్న తమ దృష్టికి తీసుకురావాలని ఈ సందర్భంగా తెలిపారు.అనంతరం స్థానికులు ఆర్జీలు సమర్పించారు.ఈ కార్యక్రమంలో ఎంపిడిఒ సుధాకర్, ఎంఆర్ఒ నరిసింహులు నాయుడు, మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.

జోరుగా జన్మభూమి

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి రూరల్

ప్రభుత్వం చేపడతున్న ఐదో విడత జన్మభూమి కార్యక్రమం మంగళవారం ప్రారంభించారు. జన్మభూమి కార్యక్రమంలో భాగంగా మొదటి రోజు కమ్మకొత్తూరు, చల్లపాళెం, చెర్లోపల్లి గ్రామాలల్లో నిర్వహించారు. చంద్రన్న కానుక, చంద్రన్న బీమా అందించారు ఈ కార్యక్రమంలో ఎంపిడిఒ మహమ్మద్ రఫీ, ఎంపిపి విజయలక్ష్మి, ఎఒ రమేష్‌రెడ్డి, మెడికల్ ఆఫీసర్ అనిల్‌కుమార్, వివిధ శాఖాధికారులు, పార్టీ మండల అధ్యక్షుడు కామేష్‌యాదవ్, సర్పంచ్‌లు, రూరల్ సిఐ సుదర్శన్ ప్రసాద్‌తో వారి సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజాశక్తి-నాగలాపురం

ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు తీసుకెళ్లి సమస్యల పరిష్కారానికి కృషిచేయడమే ఈ జన్మభూమి లక్ష్యమని ఎంపిపి కల్పన అన్నారు. మంగళవారం జన్మభూమి-మా ఊరు ఐదో విడత కార్యక్రమం మండలంలోని టిపిపాళెం, టిపికోట గ్రామాలల్లో ప్రారంభమైంది. అధికారులు ప్రజల నుంచి రేషన్‌కార్డులు, ఫించన్, ఎన్‌టిఆర్ గృహ ఆర్జీలను స్వీకరించారు. అనంతరం అర్హులైన కొంతమందికి రేషన్‌కార్డులు సభలో ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ భాస్కర్, ఎంపిడిఒ కలీల్‌సాహేబ్, ఎంఆర్ఒ శ్రీనివాసులు, ఎంఇఒ బాబయ్య,జెడ్పీటిసి సుజాత, వైద్యాధికారి నాగరాజు, ఎఒ కళావతి, అన్ని శాఖాలధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

అర్జీదారులకు రశీదులు ఇవ్వండి

సిపిఎం నాయకుడు గురవయ్య

ప్రజాశక్తి-తొట్టంబేడు

జన్మభూమి కార్యక్రమంలో ఇచ్చే ప్రతి ఆర్జీ రశీదులకు నంబర్లు వేసి ఇవ్వాలని సిపిఎం మండల కార్యదర్శి గురవయ్య అన్నారు. మంగళవారం చియ్యవరంలో జరిగిన జన్మభూమిలో పాల్గొని గ్రామస్థుల సమస్యలు రాజకీయ నాయకులుకు తెలియజేశారు. ఆర్జీలు తీసుకున్నామనికాకుండా వాటి పరిష్కారానికి శ్రీకారం చుట్టాలన్నారు. గత మూడు జన్మభూమిల్లో పశు వైద్యశాల కావాలని ఆర్జీలు ఇచ్చాం. ఇంత వరకు పట్టించుకోలేదన్నారు. ఈ ఏడాది వేల సంఖ్యంలో మండలంలో మూగజీవులు మృత్యువాడపడ్డాయి. ఇకనైనా స్పందించి చుట్టు పక్కల గ్రామాలకు అనుకూలంగా పశు వుల ఆస్పత్రి ఏర్పాటు చేయాలని ఆయన అన్నారు.



నాయకులు నిలదీస్తున్న గురవయ్య

అడ్డుకున్న గ్రామస్థులు

ప్రజాశక్తి-కెవిబీపురం

మండలంలోని బ్రాహ్మణపల్లి గ్రామంలో మంగళవారం జరిగిన మొదటి జన్మభూమి కార్యక్రమాన్ని గ్రామస్థులు అడ్డుకున్నట్టు సిపిఎం మండల కార్యదర్శి నాగరాజు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూములు పంపిణీ చేసి సంవత్సరాలు గడుస్తున్నా పేద రైతులకు మాత్రం భూములు చూపింలేదని, ఈ విషయంపై పలుమార్లు ఆర్జీలిచ్చినా పట్టించుకోవడం లేదన్నారు. వెంటనే తహశీల్దార్ ప్రకాష్‌బాబు రెండు రోజుల్లో పట్టాలు ఇచ్చిన వారందరికి భూములు చూపిస్తామని హామీ ఇవ్వగా జన్మభూమి సజావుగా జరిగింది.ఈ కార్యక్రమంలో టిడిపి మండలాధ్యక్షుడు మునస్వామి యాదవ్, తొట్టంబేడు మార్కెట్ ఛైర్మన్ రామాంజుల నాయుడు, వైస్ ఎంపిపి కిరణ్‌యాదవ్, అధికారులు పాల్గొన్నారు.



శ్రీకాళహస్తిలో జన్మభూమిని బహిష్కరిస్తున్న మిద్దిల హరి

ఫోజులకే..

ప్రజాశక్తి-కార్వేటినగరం

మండలంలో సురేంద్ర నగరం, డిఎంపురం గ్రామాలల్లో ఐదో విడత జన్మభూమి మంగళవారం ఉదయం ప్రారంభించారు. నాలుగు గంటలు వేచి చూసిన ప్రజలు ఓపిక నసించి జన్మభూమి వల్ల ఒరిగిందేమి లేదని ప్రజలు వెళ్లిపోయారు. సురేంద్ర నగరంలో సుబ్బారామరాజు, నారాయణమ్మ వీరు భార్య భర్తలు ఇద్దరు వయస్సు 70పైనే అయితే వీరికి ఒ పెన్షన్, పట్టా ఇళ్ల లేదు పూరిగుడిసెలో మగ్గుతున్నారు ఇలాంటివి ఈగ్రామంలో ఎన్నో మరుగునపడి ఉన్నాయి.

జన్మభూమిలో రైతుల సమస్యలు

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి రూరల్

మండలంలోని స్థానిక ఎడిఎ కార్యాలయంలో మంగళవారం జ్యోతిర్మయిలా ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మండలంలోని శ్రీకాళహస్తి, ఏర్పేడు, తొట్టంబేడు, కెవిబీపురం, బిఎన్‌కండ్రిగ మండలంలోని రైతులు రుణమాఫీ, ఆర్థిక లేదా ఆర్థికేతర సమస్యలు ఏవైనా ఉన్నట్లయితే రైతులు అర్జీలరూపంలో వారి ఆధార్‌కార్డు, బ్యాంకు అకౌంటు పాస్‌బుక్, పట్టా పాస్‌బుక్ కాఫీ ,మెబైల్ నంబర్ జతచేసి వారి గ్రామంలో జరిగే జన్మభూమి కార్యక్రమంలో సంబంధిత వ్యవసాయాధికారులకు అందించాలని సూచించారు. వీటిద్వారా సమస్యలు వెంటనే పరిష్కరించడం జరుగుతుందని తెలిపారు.

జన్మభూమిని అడ్డుకున్న గ్రామస్థులు

వరదయ్యపాళెం: మండలంలోని భత్తలవల్లం గ్రామంలో మంగళవారం మొదటిరోజు జరిగిన జన్మభూమి కార్యక్రమం రసాబసగా ముగిసింది. గత జన్మభూమిలో తమ సమస్యలను అర్జీ రూపంలో ఇచ్చినా ఇప్పటివరకు పరిష్కారం చేయకుండా మళ్లీ విడత జన్మభూమి నిర్వహించడంతో ఆగ్రహించిన గ్రామస్థులు అధికారులను అడ్డుకునే ప్రయత్నం చేశారు. అనంతరం ఎమ్మెల్యే తలారి ఆదిత్య సర్ది చెప్పే ప్రయత్నం చేసినా ఫలితం లేకుండా పోయింది. ఎన్నో సంవత్సరాలుగా నివాసముంటున్న తమకు కాకుండగా తమిళనాడులో నివాసముంటున్న స్థానికేతరులకు ఎన్‌టిఆర్ గృహాలు మంజూరు చేశారని ఎమ్మెల్యేను నిలదీశారు. అనంతరం పోలీసుల ఆధ్వర్యంలో జన్మభూమి కార్యక్రమాన్ని ముగించారు.



నాయకులతో వాగ్వాదం చేస్తున్న ప్రజలు



చంద్రన్న కానుకలు ఇస్తున్న అధికారులు

సమస్యల పరిష్కారానికే జన్మభూమి

ప్రజాశక్తి-తొట్టంబేడు

సమస్యల పరిష్కారానికే జన్మభూమి -మాఊరు కార్యక్రమాన్ని చంద్రబాబు నాయుడు ఏర్పాటు చేశారని మాజీ ట్రస్టు ఛైర్మన్ గురవయ్యానాయుడు అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టిడిపి ప్రభుత్వం నిరుపేదలకు అండగా ఉంటూ ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టిన ఘనత చంద్రబాబుకే దక్కిందన్నారు. జెడ్పీటీసీ అనసూయ మాట్లాడుతూ మండల ప్రజలకు తోడుగా ఉండి మౌలిక వసతులు ఏర్పాటు చేస్తామన్నారు. ఎంపిపి పోలమ్మ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఇళ్లతో పాటు మరుగుదొడ్డి కూడా కట్టుకోవాలన్నారు. మరుగుదొడ్డికి నిధులు ఆపితే వెంటనే మంజూరు చేయాలని అధికారులకు సూచించారు. అనంతరం గాలి మురళినాయుడు మాట్లాడుతూ ప్రతి ఒక్కరికి పెన్షన్లు, ఇళు ,సీసీ రోడ్లు ప్రతి గ్రామాన్ని అభివృద్ధి బాట నడిపించే బాధ్యత మాదన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ అనసూయ తహశీల్దార్ యుగంధర్, ఎంపిడిఒ , ఎఒ ,ఎంపిఎం, అధికారులు, నాయకులు పాల్గొన్నారు.

క్రీడా సామగ్రి పంపిణీ

ప్రజాశక్తి-రేణిగుంట

మండలంలోని వెదర్లచెరువు ఎస్టీ కాలనీలో మంగళవారం ఆశ స్వచ్ఛంద్ సేవా సంస్థ అధ్యక్షుడు జులియన్‌రాజు యువకులకు ఆట సామగ్రిని ఉచితంగా పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చదువుతో పాటు మానసిక ఉల్లాసం ఎంతో అవసరమని కాబట్టి యువకులు అన్ని ఆటల్లో ఉత్సాహంగా పాల్గొని పైకి ఎదగాలని కోరారు.

గుంతలమయంగా రహదారి

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి రూరల్

మండలంలోని అక్కుర్తి నుంచి పంగూరు వరకు ఉన్న ప్రధాన రహదారి గుంతలమయ్యంగా మారింది. నిత్యం ఈ రహదారిలో అనేక వందల ఆటోలు, మోటారు సైకిళ్ల తిరుగుతూ ఉంటాయి. ఈ గుంతలమయమైన రోడ్ల వల్ల ఈ రోడ్డుల్లో ప్రయాణిస్తున్న ప్రతి ఒక్కరూ తమ ప్రాణాలను అరచేతిలో పెట్టుకొని ప్రయాణించాల్సిన దుస్థితి ఏర్పడింది. కాబట్టి సంబంధిత అధికారులు వెంటనే స్పందించి నాణ్యత గల రోడ్లను నిర్మించాలని గ్రామస్థులు కోరుతున్నారు.

సేంద్రియ వ్యవసాయంతో అధిక దిగుబడి



అవగహన కల్పిస్తున్న మురళినాయుడు

ప్రజాశక్తి-తొట్టంబేడు సేంద్రియ వ్యవసాయంతో అధిక దిగబడి వస్తుందని టిడిపి మండలాధ్యక్షుడు గాలి మురళినాయుడు అన్నారు. సేంద్రియ వ్యవసాయం చేస్తే తక్కువ పెట్టుబడితో ఎక్కువ లాభం అందుతుందన్నారు. నేను కూడా సేంద్రియ వ్యవసాయం చేశానని మురళినాయుడు గ్రామస్థులకు తెలిపారు. కషాయాలను చూపించి వాటిని ఎలా తయారు చేసుకోవాలో తెలిపారు. నీమాస్త్రం, బ్రహ్మాస్తం ఉపయోగాలను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు ,అధికారులు పాల్గొన్నారు.

మత్స్య సంపదను పెంచడమే లక్ష్యం

ప్రజాశక్తి-వరదయ్యపాళెం మత్స్య సంపదను పెంచడమే లక్ష్యమని మత్స్య సహకార సంఘం కమిటీ సభ్యులు వేములయ్య అన్నారు. మంగళవారం కంచరపాళెం మత్స్య సహకార సంఘం పరిధిలో ఉన్న రాచర్ల, కడూరు తదితర గ్రామాలల్లోని చెరువుల్లో చేప పిల్లలను వదిలి పెట్టారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గ్రామ స్థాయిలోని వివిధ చెరువుల్లో మత్స్య సంపదను అభివృద్ధి చేయడంతో పాటు చెరువుల ద్వారా కొంత మందికైనా ఉపాధి కల్గే విధంగా ఈ కార్యక్రమం ఉపయోగపడుతుందన్నారు. రాబోవు కాలంలో మరిన్నె కమిటిల పరిధిలోని చెరువుల్లో సైతం చేప పిల్లలను పెంచే కార్యక్రమం చేపడుతున్నట్లు ఆయన తెలిపారు.

వేడుకగా ఆరుద్రోత్సవం

ప్రజాశక్తి-నాగలాపురం సర్వమంగళ సమేతా శ్రీపల్లీకొండేశ్వరాలయంలో ఆరుద్ర ఉత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. పరమేశ్వరునికి అత్యంత ప్రీతి పాత్రుడైన ఈ పర్వదినాన్ని నటరాజ స్వామికి ప్రత్యేక అభిషేకాలు, పూజలు నిర్వహించారు. అనంతరం వివిధ రకాల పుష్పాలతో స్వామిని ముస్తాబు చేసి గ్రామోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమాలను ఆలయ ఛైర్మన్ తిరునీలకంఠన్, ఆలయ ఇఒ మునిశేఖర్, ట్రస్టు బోర్డు మెంబర్లు ఆటో బాలాజీ, పార్తిబన్, క్రిష్ణయ్య సిబ్బంది దండపాణి శర్వాణా పరంధామ్, మధు పర్యవేక్షించారు.



ఊరేగింపుగా నటరాజ స్వామి

శ్రీలతకు బెస్ట్ టీచర్ అవార్డు

ప్రజాశక్తి-తిరుపతి సిటి

స్విమ్స్ నర్సింగ్ కళాశాలలో అసిస్టెంట్ ప్రొఫెసరుగా పని చేస్తున్న డాక్టరు ఎం.శ్రీలతకు ఉత్తమ మహిళా ఉపాధ్యాయురాలు-2018 అవార్డును అందజేశారు. మహిళా ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా విద్యా పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో ఇటీవల, శ్రీపద్మావతి డిగ్రీ కళాశాలలో జరిగిన కార్యక్రమంలో ఆమెకు అవార్డును అందజేశారు. ఈ సందర్భంగా స్విమ్స్ డైరెక్టరు డాక్టరు టిఎస్.రవికుమార్ మంగళవారం ఆమెను అభినందించారు. ఈ కార్యక్రమంలో నర్సింగ్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టరు పి.సుధారాణి, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

కోదండరామాలయంలో శతకలశాభిషేకం

ప్రజాశక్తి-తిరుపతి సిటి

తిరుపతి కోదండరామస్వామి ఆలయంలో మంగళవారం అష్టోత్తర శతకలశాభిషేకాన్ని నిర్వహించారు. ఉదయం 9 గంటలకు అమ్మవారి, స్వామి వార్ల ఉత్సవమూర్తులకు 108 కలిశాలతో అభిషేకం చేశారు. సాయంత్రం సీత లక్ష్మణ సమేత కోదండరామస్వామి ఉత్సవ మూర్తులను ఆలయ మాఢవీధులో ఊరేగించారు. ఈ కార్యక్రమంలో ఝాన్సీరాణి, మునికృష్ణారెడ్డి, శేషారెడ్డి, ఆలయ అర్చకులు, భక్తులు పాల్గొన్నారు.

కపిలేశ్వరాలయంలో ఆరుద్ర దర్శన మహోత్సవం

ప్రజాశక్తి-తిరుపతి సిటి

తిరుపతిలోని కపిలేశ్వరస్వామి ఆలంయలో మంగళవారం అరుద్ర దర్శన మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. వేకువజామున 2 నుంచి 4 గంటల వరకు మహన్యాస ఏకాదశ రుద్రభిషేకం ఏకాంతంగా నిర్వహించారు. ఉదయం 5.30 నుంచి 9.30 గంటల వరకు శివగామి సమేత నటరాజ స్వామి, మాణిక్యవాసగర్ స్వామివార్లను పురవీధుల్లో ఊరేగించారు. ఈ కార్యక్రమంలో టిటిడి స్థానిక ఆలయాల ఉపకార్యనిర్వాహణాధికారి సుబ్రమణ్యం, ఏఈవో శంకర్‌రాజు, ఇతర ఆలయ అధికారులు, భక్తులు పాల్గొన్నారు.

రాష్ట్ర ప్రజల సంక్షేమమే టిడిపి ధ్యేయం

ప్రజాశక్తి-పీలేరు



డ్వాక్రా మహిళలకు బీమా పత్రాలు అందజేస్తున్న దృశ్యం

రాష్ట్ర ప్రజల సంక్షేమమే తెలుగుదేశం ప్రభుత్వ లక్ష్యమని టీడీపీ నాయకులు జిల్లా కార్యదర్శి కోటపల్లె బాబురెడ్డి, జెడ్పీటీసీ మల్లెల రెడ్డిబాషా అన్నారు. మంగళవారం మండలంలో ప్రారంభమైన మేళ్ళచెరువులో 5వ విడత జన్మభూమి-మాఊరు కార్యక్రమానికి వారు ముఖ్య అతిథిలుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలకు అవసరమైన రేషన్‌కార్డులు, పెన్షన్‌లను ప్రభుత్వం మంజూరు చేస్తుందని అన్నారు. దేశంలోని ఆంధ్రరాష్ట్రంలో నదులను అనుసంధానం చేసిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకే దక్కిందని అన్నారు. నదుల నీరు వృధాగా సముద్రంలో కలవకుండా రైతులకు అది సాగునీరుగా ఉపయోగపడాలన్న లక్ష్యంతో ఈ బ్రహుత్తర కార్యక్రమాన్ని చేపట్టారని అన్నారు. అదే విదంగా జన్మభూమి-మాఊరు కార్యక్రమం ద్వారా ప్రజల సమస్యలను గుర్తించి వాటిని అక్కడికక్కడే పరిష్కరించాలన్న ఆదేశాల మేరకు అధికారులు ఈ కార్యక్రమాన్ని చేపట్టారని అన్నారు. ఈ సందర్భంగా ఐసీడీఎస్ ప్రాజెక్టు కార్యకర్తలు పౌష్టికాహార ప్రదర్శన, వైద్యశాఖ బృంధం వైద్య కేంద్రం, సంచార వైద్యశాల మొదలగునవి నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు కేశవర్ధన్, రమాదేవి, స్పోర్ట్స్‌మల్లి, లడ్డూజాఫర్, నియోజకవర్గ ప్రత్యేకాధికారి గోపీచంద్, ఎంపీడీఓ వసుంధర, తహశీల్దార్ మునిప్రకాశం, ఆర్‌డబ్ల్యూఎస్ డిఈఈ శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

కలకడ: ప్రజా సమష్యల పరిష్కారానికే జన్మభూమి-మన ఊరు కార్యక్రమం అని టిడిపి నియోజక వర్గ ఇంచార్జ్ కిషోర్ కుమార్ రెడ్డి అన్నారు.మంగళవారం జన్మభుమి కార్యక్రమం మొదటి రోజున మండలంలోని బాలయ్యగారిపల్లి పంచాయతీ యర్రయ్యగారిపల్లి లో యంపిడిఓ ధనలక్ష్మి,సర్పంచ్ రామయ్యల ఆధ్వర్యంలో నిర్వహించిన జన్మభూమి -మన ఊరు 5వ విడత కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ ప్రజా సమష్యల పరిష్కారానికి అధినేత చంద్రబాబు నాయుడు గ్రామాలకే వెళ్లి అధికారులు సమష్యలు పరిష్కరించేందుకు జన్మభూమి కార్యమ్రాన్ని ఏర్పాటు చేశారని అన్నారు.మండలంలో పించన్ల కోసం ప్రభుత్వం రూ.44లక్షలు ప్రతి నెల ఖర్చు పెడుతున్నదని అన్నారు.ప్రజలకు సేవలు చేయడానికి అధికారులు సిద్ధంగా వున్నారని అలా చేయని పక్షంలో నేను మీకు ఎల్లప్పుడు అందుబాటులో వుండి సమష్యలు పరిష్కరిస్తానని అన్నారు.మాయ మాటలు చెప్పే భూటకపు నాయకుల మాటలు నమ్మరాదని అన్నారు.అనంతరం బాలయ్యగారిపల్లి పంచాయతీని ఓడియఫ్ గ్రామంగా తీర్చిదిద్దడానికి కృషి చేసిన సర్పంచ్ రామయ్యను ఆయన సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ శాసన మండలి సభ్యులు శ్రీనాథ రెడ్డి, జన్మభూమి ప్రోటోకాల్ ఇంచార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు,యంపిపి శ్యామలా కాంతారావు,జడ్‌పిటిసి తిరుపతి నాయుడు,కృపాకర్ రెడ్డి,ప్రభాకర్ నాయుడు,మద్దిపట్ల వెంకట్రమణ నాయుడు,జనార్ధన్ నాయుడు,ఈశ్వర,కోటి,వై.వెంకట్రమణ,వి.యస్.సయ్యద్‌సాబ్,జిలాని,డిటి నిర్మలా దేవి,ఐసిడియస్ అధికారిణి సరస్వతి,అధికారులు తదితర నాయకులు పాల్గొన్నారు.

చంద్రన్న కానుకలు పంపిణీ

ప్రజాశక్తి-కలకడ



చంద్రన్న కానుకలను పంపిణీ చేస్తున్న నాయకులు

మండల కేంద్రం కలకడలో బాబు చౌక దుకాణంలో మంగళవారం యంపిపి శ్యామలా కాంతారావు,జడ్‌పిటిసి తిరుపతి నాయుడు,సర్పంచ్ రంగీన్ సాబ్‌లు చంద్రన్న కానుక బ్యాగులను పంపిణి చేసారు. ఈ సంధర్భంగా వారు మాట్లాడుతూ పేద ప్రజలు సంక్రాంతి కానుకను ఘనంగా నిర్వహించుకోవాలనే దృక్పథంతో అధినేత చంద్రబాబు నాయుడు ఈ కానుకను ప్రవేశ పెట్టినట్లు వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో నాయకులు జిలాని తదితరులు పాల్గొన్నారు.

ఎస్సీ హాస్టల్‌ను పరిశీలించిన కలెక్టర్

స్వీపర్‌కు పింఛను, గృహం మంజూరు

ప్రజాశక్తి- పాకాల

మండల కేంద్రంలోని ఎస్సీ బాలుర సంక్షేమ వసతి గృహాన్ని, బిసి బాలుర వసతి గృహాన్ని కలెక్టర్ ప్రద్యుమ్న ఆకస్మికంగా పరిశీలించారు. వంటగది, బయోమెట్రిక్ హాజరు, స్టోర్‌రూం, మరుగుదొడ్లు, ఆహారం, పరిశుభ్రతను తనిఖీ చేశారు. టాయిలెట్లు శుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. బాత్‌రూం డోర్లు విరిగిపోవడంతో వార్డెన్ నవీన్‌ను వెంటనే మరమ్మతులు చేయాలని ఆదేశించారు. అలాగే జిల్లాలోని అన్ని వసతి గృహాలను పరిశుభ్రంగా ఉంచాలని, సాంఘీక సంక్షేమ శాఖ జెడి విజయ్‌కుమార్‌ను ఆదేశించారు. ఖాళీ స్థలంలో మొక్కలు నాటాలన్నారు. వాటర్ ప్లాంట్ మంజూరు చేయాలని విద్యార్థులు కలెక్టర్‌ను కోరగా హాస్టల్‌ను పరిశుభ్రంగా ఉంచుకుంటే మంజూరు చేస్తామని కలెక్టర్ అన్నారు. హాస్టల్‌లో స్వీపర్‌గా ఉన్న వృద్ధురాలు తనకు వితంతు, వృద్ధాప్య పింఛను, ఇల్లు మంజూరు చేయాలని కొరగా వెంటనే పింఛను, ఇల్లు మంజూరు చేశారు. ఈ కార్యక్రమంలో జెసి గిరిషా, వార్డెన్ తదితరులు పాల్గొన్నారు.

ట్రాక్టర్ బోల్తా

ఐదుగురికి గాయాలు

ప్రజాశక్తి-శాంతిపురం

42వ జాతీయ రహదారిపై శాంతిపురం 7వ మైలు వద్ద ట్రాక్టర్ బోల్తాపడిన ఘటనలో ఐదుగురు కూలీలకు గాయాలయ్యాయి. బైరెడ్డిపల్లి నుంచి కూలిపనులకు వెళ్ళి తిరిగి వస్తున్న ట్రాక్టర్ ప్రమాదానికి గురైంది. ఈ ఘటనలో కూలీలు మద్యం సేవించి ఉన్నందున ఈ ప్రమాదం సంభవించినట్లు స్థానికులు తెలిపారు. క్షతగాత్రులను కుప్పం సిఐ రాజశేఖర్ స్థానిక రాల్లబూజుగుదూరు పోలీసు సిబ్బంది 108 వాహనంలో ఆస్పత్రికి తరలించారు.

ఎన్‌ఎంసిని రద్దు చేయాలి

ప్రజాశక్తి-తిరుపతి సిటి

కేంద్ర ప్రభుత్వం మెడికల్ కౌన్సిల్ ఆఫ్ ఇండియాను రద్దు చేస్తూ నేషనల్ మెడికల్ కమిషన్‌ను నియమించాలనే నిర్ణయాన్ని వెంటనే రద్దు చేయాలని ఆంధ్రప్రదేశ్ మెడికల్ అండ్‌సేల్స్ రెప్రజెంటేటివ్స్ నాయకులు డిమాండు చేశారు. ఇండియన్ మెడికల్ అసోసియేషన్ డాక్టర్లు చేస్తున్న సమ్మెకు మంగళవారం వారు మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఆ సంఘం నాయకులు మాట్లాడుతూ వైద్యరంగాన్ని కలుషితం చేసి ప్రజారోగ్యాన్ని వీధుల పాలు చేసే ప్రభుత్వ విధానాలను కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు మానుకోవాలని హితవు పలికారు. మెడికల్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా విధానాలను పరిశీలించి ఏదైనా సవరణలు ఉంటే సరిచేయాలేకానీ, నేషనల్ మెడికల్ కమిషన్‌ను ఏర్పాటు చేయాలనే నిర్ణయం లోప భూఇష్టమన్నారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం రాష్ట్ర నాయకులు రామకృష్ణ, జిల్లా నాయకులు కె.జగన్‌మోహన రావు, తదితరులు పాల్గొన్నారు.

అనాథాశ్రమానికి యాచకుడి డబ్బు విరాళం

ప్రజాశక్తి-తిరుపతి సిటి

గత నెల 29న తిరుచానూరు వద్ద మృతి చెందిన యాచకుడి వద్దనున్న డబ్బును అతని చివరి కోరిక మేరకు అనాథ శరణాలయానికి విరాళంగా అందజేశారు. స్థానిక అవిలాల వద్దనున్న అనాథ శరణాలయం వద్ద మంగళవారం తిరుపతి అర్బన్ ఏఎస్‌పి ఎంవిఎస్.స్వామి ఆధ్వర్యంలో యాచకుడికి చెందిన 10,340 రూపాయల మొత్తాన్ని అనాథ శరణాలయానికి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తిరుచానూరు వద్ద అనారోగ్యంతో మృతి చెందిన యాచకుడు తన వద్దనున్న సొమ్మును ఏదైనా అనాథ శరణాలయానికి ఇవ్వాలని, పోలీసుల సమీక్షంలో అంతక్రియలు చేయాలని లిఖితపూర్వంగా రాసిపెట్టాడన్నారు. ఆయన కోరిక మేరకు పోలీసుల సమక్షంలోనే అంతక్రియలు చేశామని, యాచకుడి వద్దనున్న డబ్బును మాతృశ్య శరణాలయానికి అందజేశామన్నారు. వీటిని అనాథ పిల్లల పోషణ నిమిత్తం ఈ మొత్తాన్ని ఖర్చు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో శ్రీదేవి, సాయివైష్ణవి, సూర్య, వేణుగోపాల్‌రెడ్డి, శశికళ, లేపాక్షి తదితరులు పాల్గొన్నారు.

6న జాబ్‌మేళా

ప్రజాశక్తి-తిరుపతి సిటి

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో ఈ నెల 6న జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు ఆ సంస్థ ప్రాజెక్ట్ మేనేజరు ఆర్.లోకనాథం మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. శ్రీకాళహస్తి ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో ఉదయం 9 నుంచి జరిగే జాబ్‌మేళాలో సిఎంసి మెకానిక్‌ట్రైనీస్ ఆపరేటర్, ట్రైనీస్ ఆపరేటర్ ఫర్ ఫౌండ్రీ పోస్టులకు ఇంటర్వ్యూలు జరుగుతాయని పేర్కొన్నారు. ఎస్‌ఎస్‌సి ఇంటర్ చదివినవారు ఈ పోస్టులకు అర్హులని తెలిపారు. నిరుద్యోగులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, వివరాలకు 9505601887 ఫోన్ నెంబరును సంప్రదించాలని కోరారు.

స్విమ్స్ ఓపీ వివరాలు



టిటిడి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న శ్రీవేంకటేశ్వర వైద్యవిజ్ఞాన సంస్థ ఓపి వివరాలు. ఓపి సమయం ఉ॥7 నుంచి 11గంటల వరకు, ప్రతి ఆదివారం ఓపికి సెలవు దినం.

గది నెంబరు	విభాగం పేరు	ఓపి రోజు
11	రక్తనమునాలు సేకరణ కేంద్రం	ప్రతి రోజు
16, 17	సీటీ సర్జరీ	ప్రతి రోజు
18, 19	కార్డియాలజీ(గుండె వ్యాధులు)	ప్రతి రోజు
21, 22, 23	న్యూరాలజీ	ప్రతి రోజు
25, 26	మెడిసిన్	ప్రతి రోజు
29	హెమటాలజీ	ప్రతి రోజు
35,36,37	నెఫ్రాలజీ	సోమ, బుధ, శుక్రవారం
39, 40	ఎండోక్రినాలజీ	ప్రతిరోజు
41	సర్జికల్ గ్యాస్ట్రో ఎంట్రాలజీ	ప్రతి రోజు
27, 28	న్యూరో సర్జరీ	సోమ, బుధ, శుక్రవారం
31	జనరల్ సర్జరీ, రుమటాలజీ	సోమ, బుధ, శుక్రవారం
39	ప్లాస్టిక్ సర్జరీ	సోమ, బుధ, శుక్రవారం
31	సర్జికల్ ఆంకాలజీ	మంగళ, గురు, శనివారం
32	మెడికల్ ఆంకాలజీ	మంగళ, గురు, శనివారం
28	రేడియేషన్ ఆంకాలజీ	మంగళ, గురు, శనివారం

ప్రత్యేక ఓపి సేవలు

32	బ్రెస్ట్ క్లినిక్	సోమవారం
25, 26	చెస్ట్ క్లినిక్	సోమ, శనివారం
39, 40	జువైనెల్ డయాబెటిక్ క్లినిక్	ప్రతి నెల రెండో శనివారం
39, 40	ఎండోక్రినాలజీ	మంగళవారం
25, 26	రుమటాలజీ క్లినిక్	మంగళ, గురు, శనివారం
39, 40	మాస్టర్ హెల్త్ చెకప్	ప్రతి రోజు

సాయంత్రం 3 నుంచి 6 గంటల వరకు ప్రత్యేక ఓపి సేవలు

18, 19	కార్డియాలజీ	ప్రతి రోజు

ఆదివారం ఉచిత ఓపి సేవలు

39, 40	డయాబెటిక్	పతి నెల రెండో ఆదివారం
21, 22	ఎపిలెప్సీ	ప్రతి నెల మూడో ఆదివారం
18, 19	హైపర్‌టెన్షన్ క్లినిక్	ప్రతి నెల నాల్గో ఆదివారం

శ్రీపద్మావతి మహిళా వైద్యకళాశాల అనుబంధంగా....

స్విమ్స్ ఓపిడి విభాగంలో ...

(దంత వైద్యం, ఊపిరితిత్తుల వ్యాధులు,
టిబి, శ్వాసకోశవ్యాధులు, స్పీచ్ థెరఫీ) ప్రతి రోజు.

300 పడకల శ్రీపద్మావతి మహిళా వైద్యకళాశాలలో....

మెడిసన్ నాల్గో యూనిట్	సోమ, బుధ, శుక్రవారం.
స్త్రీ వ్యాధులు, ప్రసూతి వైద్య విభాగం	ప్రతి రోజు
ఈఎన్‌టి(చెవి, ముక్కు, గొంతు)	ప్రతి రోజు
డెర్మటాలజీ(చర్మవ్యాధుల విభాగం)	ప్రతి రోజు
పిడియాట్రి (చిన్నపిల్ల వైద్య విభాగం)	ప్రతి రోజు
సైకియాట్రి (మానసిక వైద్య విభాగం)	ప్రతి రోజు

స్విమ్స్ టెలిఫోన్ ఎక్సేంజ్(పిబిఎక్స్) - 0877 2287777
స్విమ్స్ క్యాజువాలిటీ నెంబరు-0877 2288888, 0877 2286388
స్విమ్స్ రిసెప్షన్ నెంబరు - 0877 2287740

టమోటా రైతులకు తప్పని కష్టాలు

- గిట్టుబాటు ధరలేక పొలాల్లోనే వదిలేస్తున్న పంట
- కోల్డ్ స్టోరేజీ లేక రోడ్డుపక్కనే పారబోస్తున్న వైనం
- మొదటి రకం రూ.6లు, రెండవ రకం రూ.3లు



ప్రజాశక్తి - మదనపల్లె అర్బన్ : పడమటి మండలాల్లో టమోటా సేద్యం రైతుల పాలిట భారంగా మారింది. ధరల స్థిరీకరణ లేకపోవడంతో రైతులకు నష్టాలు తప్పడం లేదు. మరో వైపు దళారుల జోక్యంతో వినియోగదారులకూ భారం తప్పడం లేదు. ఒకసారి అన్యూహ్యంగా ధరలు పెరుగుతాయి రైతులు తమకు గిట్టుబాటు ధర వస్తుంది అని సంతోషించే లోపే మళ్లీ ధర పతనమై రైతు నష్టాల ఊబిలో కూరుకుపోతారు. దక్షిణ భారతదేశంలో మదనపల్లె మార్కెట్‌యార్డు ప్రత్యేక గుర్తింపు ఉంది. ఇక్కడ నుంచి తమిళనాడు, కర్నాటక, మహారాష్ట్ర, ఛత్తీష్‌గడ్, విజయవాడ, హైదరాబాద్ ప్రాంతాలకు టమోటాలు ఎగుమతి చేస్తుంటారు. ఇటీవల కాలంలో తమిళనాడు, కర్ణాటకాలోని కొన్ని జిల్లాల్లో టమోటా సాగు అవుతోంది. దిగుబడులు పెరిగి ఆ ప్రభావం మదనపల్లె మార్కెట్‌పై పడుతోంది. దీంతో అక్కడి నుంచి వచ్చే వ్యాపారుల సంఖ్య తగ్గుతుముఖం పట్టింది. ఇటీవల కాలంలో బయట ప్రాంతాల్లోనూ టమోటా దిగుబడులు పెరగడంతో ప్రస్తుతం మదనపల్లె మార్కెట్‌లో ధరలు బాగా తగ్గుముఖం పట్టాయి. బుధవారం మదనపల్లె మార్కెట్‌లో కిలో మొదటి రకం ధర రూ.6 నుంచి రూ.5ల వరకు, రెండవ రకం ధర రూ.3ల నుంచి రూ.3.50ల వరకూ పలికింది. సరుకును నిల్వ చేసుకోవడానికి కోల్డ్ స్టోరేజ్ సదుపాయాలు లేక పోవడంతో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. సహకార రంగంలో కోల్డ్ స్టోరేజ్ యూనిట్‌ను ప్రారంభించాలని దశాబ్దాలుగా రైతులు డిమాండ్ చేస్తున్నప్పటికీ పాలకులు పట్టించుకున్న పాపానపోలేదు.

పెరిగిన సాగు ఖర్చులు: టమోటా సాగు ఖర్చులు విపరీతంగా పెరిగిపోయాయి. ఎకరా సాగు ఖర్చు రూ.1.40లక్షల వరకు పెరిగిందంటే ఆశ్చర్యం లేదు. ముఖ్యంగా విత్తనాలు, కూలీలు, ఎరువులు, పురుగు మందుల ధరలు బాగా పెరిగిపోయాయి. ధర పతనమైన సందర్భాల్లో పంటపై పెట్టిన పెట్టుబడులు కూడా రాకుండా రైతులు అప్పులపాలవుతున్నారు. కనీసం కోత కూలీలు, రవాణా ఖర్చులు కూడా రాకపోవడంతో పంటను పొలాల్లోనే పశువులకు వదిలేస్తున్నారు. కొందరు రైతులు మార్కెట్ పరిసరాల్లో పారబోస్తున్నారు. మదనపల్లె మార్కెట్‌లో కోల్డ్ స్టోరేజ్ యూనిట్లు తక్షణం ప్రారంభించాలని రైతులు కోరుతున్నారు.

మంత్రికి మొరపెట్టుకున్న పాడి రైతులు

ప్రజాశక్తి-సోమల: మీ ఉచిత కానుకలు వద్దు, మీ సంక్షేమ పథకాలు అసలు వద్దు, మేము పాడి రైతులం పాలు అమ్ముకుని జీవిస్తున్నాం. పాలకు గిట్టుబాటు ధర ఇచ్చి మమ్ములను ఆదుకుంటే అదే పదివేలు అంటూ జన్మభూమి, మా ఊరు గ్రామ సభకు విచ్చేసిన మంత్రి అమరనాథరెడ్డిని రైతులు డిమాండ్ చేసిన సంఘటన మండలంలో మంగళవారం చోటుచేసుకుంది. మండలంలోని 81 చిన్నఉప్పరపల్లె పంచాయతీ శీలంవారిపల్లె దళితవాడ వద్ద జరిగిన గ్రామ సభకు ముఖ్య అతిథిగా భారీ పరిశ్రమశాఖ మంత్రి అమరనాథరెడ్డి విచ్చేశారు. రైతులు మాట్లాడుతూ ప్రభుత్వం అందించే ఉచిత పథకాలు, కానుకలు ఇవ్వేమీ అక్కర్లేదని వ్యవసాయం, పాల అమ్మకంపై జీవించే రైతులకు వాటికి గిట్టుబాటు ధర కల్పిస్తే చాలని బహిరంగ సభలో గట్టిగా అన్నారు. పాడిపరిశ్రమపై రైతులు చేసిన డిమాండ్‌కు ఆయన ఎలాంటి సమాధానం చెప్పకపోవడం గమనార్హం. వికలాంకుడు నాగరాజు మాట్లాడుతూ తనకు రేషన్ కార్డు ఉన్నా బియ్యం, ఇతర సరుకులు అందకపోవడం వల్ల పస్తులు పడుకోవాల్సి వస్తున్నాదని ఆవేదన వ్యక్తం చేశాడు. దీనికి తహశీల్దార్ సమస్యను వెంటనే పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.

అడుగడుగునా వినతుల వెల్లువ

సంఘమిత్రల సమస్యలు పరిష్కరించాలని వినతి
సహకార నూనె కర్మాగారాన్ని మూసేశారని ఫిర్యాదు
సిపిఎస్ రద్దు కోరిన ఉపాధ్యాయులు
అధికారంలోకి రాగానే సమస్యలు పరిష్కరిస్తా: జగన్



జగన్‌కు వారి సమస్యలను విన్నవిస్తున్న మహిళ

ప్రజాశక్తి-వాల్మీకిపురం: ప్రతిపక్షనేత, వైసిపి అధినేత వైఎస్ జగన్మోహన్‌రెడ్డి చేపట్టిన ప్రజా సంకల్పయాత్రకు జనహోరు పోటెత్తింది. మంగళవారం ఉదయం మదనపల్లె మండలం చిన్నతిప్పసముద్రం నుంచి ప్రారంభమైన ప్రజా సంకల్పయాత్ర పూలవాండ్లపల్లె, కాశీరావుపేట మీదుగా వాల్మీకిపురం మండలంకు చేరుకొంది. బోగంపల్లె ప్రాజెక్టు నుంచి పీలేరు ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి, రాజంపేట ఎంపి పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డి ఘన స్వాగతం పలికారు. మండలంలోని ఉపాధ్యాయులు జగన్‌ను కలసి సీపీఎస్‌ను రద్దు చేయాలని, అలాగే వేరుశెనగకు గిట్టుబాటు ధర కల్పించాలని కోరారు. సహకార నూనె కర్మాగారాన్ని మూసి వేయించారని రైతులు ఫిర్యాదు చేశారు. సంఘమిత్రల ఉద్యోగాలు క్రమబద్ధీకరించి, జీతాలు పెంచాలని వైఎస్ జగన్మోహన్‌రెడ్డికి వినతిపత్రం అందించారు. జగన్ మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు ప్రజలను మోసం చేసి గద్దెనెక్కారని, టిడిపి పాలనలో అంతా తెలుగు తమ్ముళ్లకే మేలు జరుగుతుందన్నారు. ప్రజలు అనేక సమస్యలతో బాధపడుతుంటే టిడిపి ప్రభుత్వం నిమ్మకునీరెత్తినట్లు వ్యవహరిస్తుండడం దారుణమన్నారు. తమ ప్రభుత్వం అధికారంలోకి రాగానే అన్ని రంగాల వారిని అన్ని విధాల ఆదుకొని పూర్వ వైభవం తీసుకొస్తామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మదనపల్లె ఎమ్మెల్యే దేశాయ్ తిప్పారెడ్డి, వైసిపి ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, అధిక సంఖ్యలో మహిళలు, వృద్ధులు, అభిమానులు పాల్గొన్నారు.

సంకల్పయాత్రకు ఏర్పాట్లు పూర్తి

ప్రజాశక్తి-కలికిరి: రాష్ట్రంలో జరుగుతున్న జగన్ ప్రజాసంకల్పయాత్రలో భాగంగా నేడు కలికిరికి విచ్చేయుచున్న సందర్భంగా నాయకులు, కార్యకర్తలు ఘనంగా ఏర్పాట్లు పూర్తి చేశారు. వైసిపి మండల కన్వీనర్ చింతల రమేష్‌రెడ్డి, ఎంపిటిసిలు ప్రతాపరెడ్డి, వెంకటరెడ్డిల ఆధ్వర్యంలో కలికిరి జఎన్‌టియు నుంచి చెరువుముందరపల్లె వరకు రోడ్డుకు ఇరువైపులా జగన్ ఫ్లెక్సీలతో నింపేశారు. కార్యకర్తలు, నాయకులు జగన్‌కు స్వాగతం పలకడానికి ఎంతో ఉత్సాహంగా ఉన్నారు.

చంద్రన్న సంక్రాంతి కానుకలు పంపిణీ

ప్రజాశక్తి-పెద్దమండ్యం: మండలంలోని రెడ్డివారిపల్లె, పెద్దమండ్యం మూడు రేషన్ షాపుల్లో మంగళవారం రేషన్ కార్డుదారులకు చంద్రన్న సంక్రాంతి కానుకలు టిడిపి మండలాధ్యక్షుడు సిద్ధవరం ప్రసాద్ ఆధ్వర్యంలో డీలర్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు మార్కెల్ కమిటీ మెంబర్ మధుకర్, రేషన్ షాపు డీలర్లు, కార్డుదారులు పాల్గొన్నారు.

50వ రోజుకు చేరిన జగన్ పాదయాత్ర

ప్రజాశక్తి-మదనపల్లె రూరల్: మంగళవారం మదనపల్లె మండలంలోని సిటియం నుంచి ఉదయం 8 గంటలకు మొదలైన జగన్ ప్రజా సంకల్ప పాదయాత్ర 50వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా కాశీరావుపేట వద్ద మదనపల్లెకు చెందిన వికలాంగులతో ఆయన మాట్లాడుతూ తాను అధికారంలోకి వచ్చాక వికలాంగులకు ప్రత్యేకమైన కార్పొరేషన్ ఏర్పాటు చేసి వికలాంగులను అన్ని విధాలా అదుకుంటామన్నారు. టిడిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి నాలుగు సంవత్సరాలు పూర్తి కావస్తున్నా ఏ ఒక్క వికలాంగునికి పింఛన్లు సరిగ్గా ఇవ్వలేదని 2వ తేదీ జరిగిన జన్మభూమిలో కూడా ప్రజలకు న్యాయం జరగలేదన్నారు. 1.5 లక్షలపైన జనాభా ఉన్నా అతి పెద్ద రెవెన్యూ డివిజన్ అయిన మదనపల్లెలో కేవలం 1400 రేషన్ కార్డులు ఇవ్వడం దారుణమని అన్నారు.

ఎస్‌టియు క్యాలెండర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి-రొంపిచెర్ల: ఎస్‌టియు నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఎంఈఓ చంద్రమోహన్‌రెడ్డి, ఆ సంఘ నాయకులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎస్‌టియు రాష్ట్ర కౌన్సిలర్ లక్ష్మిరెడ్డి మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి నిరంతరం రాజీ లేని పోరాటాలు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్‌టియు అధ్యక్షుడు అమరనాయక్, కార్యదర్శి వెంకట్రామయ్య, జిల్లా నాయకులు లోకనాథరెడ్డి, రమేష్, రమాపతి, రమణారెడ్డి, సాధిక్, మోహన్‌కుమార్, సునిత, ఫక్రుద్దీన్, బావాజాన్, శ్రీరాములు, జయప్రకాష్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

గత జన్మభూమి అర్జీలకు మోక్షం ఎప్పుడో..

- సిపియం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వాడ గంగరాజు



ప్రజాశక్తి-వాల్మీకిపురం: పీలేరు నియోజకవర్గంలో గత జన్మభూమిలో వివిధ రకాల సమస్యలపై ఇచ్చిన అర్జీల పరిష్కారానికే ఇంత వరకు అతీగతీ లేదని, ఈ అర్జీల పరిష్కారానికి ఎప్పుడు మోక్షం కలుగుతుందో అని సిపియం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వాడ గంగరాజు ఆరోపించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో 55,500 అర్జీలు వచ్చాయని, ఈ అర్జీలు ఏమయ్యాయో అర్థం కావడం లేదన్నారు. అర్జీలను ఆన్‌లైన్ చేస్తామని చెప్పి ఇంత వరకు చేయలేదని ఆరోపించారు. నిజమైన అర్హులు ఫించన్‌లు, రేషన్‌కార్డుల కోసం ఎదురుచూస్తుంటే.. జన్మభూమి కమిటీ జోక్యంతో అనర్హులకు ఎక్కువ శాతం వెళ్తున్నాయని ఆరోపించారు. నియోజకవర్గంలో హార్టికల్చర్ నర్సరీలు పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్నాయని, ఒక దానికి కూడా పర్మిషన్‌లు లేవన్నారు. నారును పెంచే పద్ధతి అశాస్త్రీయంగా ఉండడంతో పంటలు రాక రైతులు నష్టపోతున్నారని, వాటిపై ఎవ్వరూ పట్టించుకున్న పాపాన పోలేదన్నారు. బ్యాంక్ అధికారులు షరత్తులు పెట్టకుండా రైతులకు రుణాలు ఇవ్వాలని, గొర్రెలు, మేకలు పెంపకందారులకు సొసైటీల ద్వారా రుణాలు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. ఇప్పటికైన ప్రజల సహనాన్ని పరీక్షించకుండా రాజకీయాలకు అతీతంగా ప్రజా సమస్యలపై దృష్టి పెట్టాలన్నారు.

తూతూ మంత్రంగా 5వ విడత జన్మభూమి

మదనపల్లె అర్బన్ : మంగళవారం స్థానిక 1వ వార్డులో ఆ వార్డు కౌన్సిలర్ నీలకంఠం ఆధ్వర్యంలో జన్మభూమి గ్రామసభ జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా తిరుపతి ఎంఎల్‌సి దొరబాబు హాజరైయ్యారు. కొత్తగా మంజూరైన రేషన్‌కార్డులు, పింఛన్‌లను అందజేశారు. అధికారులు ప్రజల నుండి ఆర్జీలను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంఎల్‌సి నరేష్‌కుమార్‌రెడ్డి, మాజీ ఎంఎల్ఏ దొమ్మలపాటి రమేష్, మున్సిపల్ చైర్మెన్ కొడవళిశివప్రసాద్, మార్కెట్ యార్డు చైర్మన్ గుర్రప్పనాయుడు, వైస్‌చైర్మన్ భవానీప్రసాద్, మున్సిపల్ కమీషనర్ భవానీప్రసాద్, కౌన్సిలర్లు బాబునాయుడు, ఆంజనేయులు, టిడిపి నాయకులు ఎస్.ఎ.మస్తాన్, రాటకొండమధుబాబు, అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

మదనపల్లె రూరల్: పెంచుపాడు, మాలేపాడు, కొత్తవారిపల్లె, రెడ్డివారిపల్లె గ్రామాల్లో మంగళవారం జన్మభూమి, మా ఊరు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎంఎల్‌సి దొరబాబు హాజరయ్యారు. రోడ్లు, అంగన్‌వాడీ కేంద్రాల నిర్మాణాలకు నిధులు మంజూరైన ఎందుకు వేయలేదని నోడల్ అధికారిని కట్టుబావి గ్రామప్రజలు నిలదీశారు. రేషన్ కార్డుల కొరకు పంచాయతీలో 400 ధరకాస్తులు చేసుకుంటే కేవలం 39 మాత్రమే వచ్చాయని మిగిలిన వాటి పరిస్థితి ఏంటని గ్రామస్తులు నిలదీయడంతో తహశీల్దార్ రంగస్వామి ఈ సమస్యను 5వ తేదీ లోపు పరిష్కరిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ రంగస్వామి, ఎండిఓ లక్ష్మీపతి, మార్కెట్ చైర్మన్ గుర్రప్పనాయుడు, మండల టిడిపి అధ్యక్షుడు దొరస్వామినాయుడు, సర్పంచు దండుశాంతమ్మ, ఎంపిటిసి లక్ష్మీదేవి, తదితరులు పాల్గొన్నారు.

రామసముద్రం: మండలంలోని నారిగానిపల్లె పంచాయతీ, పెద్దకురప్పల్లె పంచాయతీలలో మంగళవారం ఎంపిడిఓ వెంకటసిద్ధయ్య, ఆర్‌డబ్ల్యూఎస్ ఇఇ వెంకటరమణల ఆధ్వర్యంలో జన్మభూమి కార్యక్రమాన్ని నిర్వహించారు. ముఖ్యంగా పింఛన్లు, గృహ నిర్మాణ పథకాలు, కొత్త రేషన్ కార్డులు, పంపిణీ చేశారు. కొత్త దరఖాస్తులు వెల్లువెత్తాయి. బొమ్మనచెరువు శ్రీరాములు, బోడిపాటి శ్రీనివాసులు, రాందాస్‌చౌదరి, మండల అధికారులు, సర్పంచ్ తలారి లక్ష్మీదేవమ్మ, తలారి శ్రీనివాసులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

పుంగనూరు: 5వ విడత జన్మభూమి, మా ఊరు కార్యక్రమంలో తెలుగుదేశంపార్టీ నాయకులు, కార్యకర్తలదే హవాగా కొనసాగుతోంది. పుంగనూరు అర్బన్, రూరల్ చంద్రమాకులపల్లె, బోడేవారిపల్లె, మేలుపట్ల హైస్కూల్, మార్కెట్ కమిటీలలో జరిగింది. ఈ కార్యక్రమం ఎంపిడిఓ లక్ష్మీపతినాయుడు, మున్సిపాలిటీలో కమిషనర్ కె.లోకేశ్వరవర్మల ఆధ్వర్యంలో నిర్వహించారు. వైసిపి నాయకులు, ప్రజలు జన్మభూమిని బహిష్కరించి ఎవరూ పాల్గొనలేదు. టిడిపి ఇన్‌చార్జ్ వెంకటరమణరాజు జన్మభూమి కమిటీ సభ్యులు మధుసూధన్‌రాయల్, రామకృష్ణంరాజు, కేశవమూర్తి, సుబ్బరాయప్ప పాల్గొన్నారు.

తంబళ్ళపల్లె: కోసువారిపల్లెలో జన్మభూమిలో వచ్చే ప్రతి సమస్యను జవాబుదారిగా పరిష్కరిస్తామని ఎంఎల్ఎ శంకర్‌యాదవ్ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండలాధ్యక్షుడు భాస్కర్‌నాయుడు, ఎంపిపి వేణుగోపాల్‌రెడ్డి, నియోజకవర్గ స్పెషల్ ఆఫీసర్ శ్రీనివాసులురావు, తహశీల్దార్ సురేష్‌బాబు, మాజీ జెడ్పిటిసి రామచంద్ర, బాలిరెడ్డిగారిపల్లె సర్పంచ్ సుజాత, గ్రామాధ్యక్షులు శివారెడ్డి, ధనశేఖర్, రవిచంద్ర, శివరాములు, టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మొలకలచెరువు: గ్రామంలో ఉన్న ప్రజా సమస్యల పరిష్కారం కోసమే జన్మభూమి మా ఊరు గ్రామ సభలను రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్నాదని మండలాధ్యక్షులు ఆశాభి, మండల జెడ్పిటిసి కోవైట్ శంకర అన్నారు. మంగళవారం మండలంలోని కాలువపల్లె, గూడుపల్లె గ్రామాల్లో సర్పంచులు జమయ్య ప్రమీళల అధ్యక్షతన 5వ విడత జన్మభూమి, మా ఊరు గ్రామ సభలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల స్పెషల్ ఆఫీసర్ అబ్దుల్, ఎంపిడిఓ రాజగోపాల్, తహశీల్దార్ అమరేంద్రబాబు, ఎఎంసి వైస్ చైర్మన్ కెవి.రమణ, వైస్ ఎంపిపి నరసింహారెడ్డి, ఎంపిటిసి మస్తాన్‌వలి,తదితరులు పాల్గొన్నారు.

సదుం: మంగళవారం మండలంలోని తిమ్మానాయినిపల్లె, అమ్మగారిపల్లె గ్రామాల్లో జన్మభూమి కార్యక్రమాన్ని నిర్వహించారు. తహశీల్దార్ హనుమానాయక్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో భూ సమస్యలు, దారి సమస్యలు ఏవైనా ఉంటే తమ దృష్టికి తీసుకువస్తే పరిష్కరిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ దేవేంద్రబాబు, మండల స్థాయి అధికారులు, జన్మభూమి కమిటీ సభ్యులు, ఏఎస్ఐ గోపాల్‌నాయక్ పలువురు గ్రామస్తులు పాల్గొన్నారు.



నెలవంక...నంది వంక



శ్రీకాళహస్తీశ్వరాలయం గోపురం వద్ద మంగళవారం రాత్రి కనిపించిన చిత్రం. - సేకరణ : కామేష్, ప్రజాశక్తి విలేకరి

జన్మభూమిలో అధికారులను నిలదీసిన సిపిఎం

విలీన పంచాయతీల్లో పన్నులు తగ్గించాలని వినతి
ప్రతి అర్జీదారునికీ రశీదు ఇవ్వాలంటూ డిమాండ్

ప్రజాశక్తి- తిరుపతి సిటీ ప్రతినిధి

జన్మభూమి-మా ఊరు కార్యక్రమంలో ప్రజా సమస్యలపై ప్రజాప్రతినిధులు, అధికారులను తిరుపతిలో సిపిఎం నాయకులు నిలదీశారు. నగర పరిధిలోని 1, 11, 21, 31, 41వ వార్డుల్లో జన్మభూమి-మా ఊరు కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. తొలుతగా 1వ వార్డులోని తిమ్మినాయుడు పాళెం పంచాయతీ కార్యాలయం వద్ద జన్మభూమి కార్యక్రమాన్ని ప్రారంభించారు. దీనికి ముఖ్యఅతిథులుగా తిరుపతి మున్సిపల్ కమిషనర్ హరికిరణ్, ఎమ్మెల్యే సుగుణమ్మ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారానికే 5వ విడత జన్మభూమికి ప్రభుత్వం శ్రీకారం చుట్టిందన్నారు. అర్హులైన వారికి పింఛన్లు, రేషన్‌కార్డులు, ఇళ్లు, ప్రభుత్వ పథకాలను ప్రజల వద్దకు తీసుకొచ్చేందుకే ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు వివరించారు. అనంతరం పలువురు వృద్ధులకు పింఛన్లు, ఎన్‌టిఆర్ ఇంటి పత్రాలు, రేషన్‌కార్డులు అందజేశారు. ప్రజల నుంచి వినతులను స్వీకరించారు. ఈ నేపథ్యంలో సిపిఎం నగర కార్యదర్శి టి.సుబ్రమణ్యం నేతృత్వంలో కార్యకర్తలు అక్కడికి చేరుకుని ప్రజా సమస్యలపై అధికారులు, ప్రజాప్రతినిధులను నిలదీశారు. కార్పొరేషన్‌లో విలీనమైన తిమ్మినాయుడు పాళెం, రాజీవ్‌నగర్, ఎంఆర్ పల్లి పంచాయతీలోని ప్రజలపై అధికారులు పెద్దఎత్తున పన్నుల భారాలను మోపుతున్నారని ధ్వజమెత్తారు. ఆ పంచాయతీల్లో తెలుగు గంగ నీళ్లు, అండర్ గ్రౌండ్ డ్రెయినేజీ, రోడ్లు, కాలువ సౌకర్యం కల్పించేందుకు అధికారులు చొరవ చూపాలని కోరారు. జన్మభూమిలో ఇచ్చే ప్రతి అర్జీకి రశీదు ఇవ్వాలని అప్పుడే జవాబుదారీతనం ఏర్పడుతుందని పేర్కొన్నారు. నగరంలో షేర్ ఆటోలపై విధించిన ఆంక్షలను ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. తోపుడు బండ్ల వ్యాపారులపై అధికారుల వేధింపులను మానుకోవాలని కోరారు. ఇళ్లస్థలాల సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. అనంతరం సమస్యలపై వినతిపత్రాన్ని కార్పొరేషన్ కమిషనర్ హరికిరణ్‌కు అందజేశారు. అలాగే వరదరాజ నగర్‌లో నిర్వహించిన జన్మభూమి కార్యక్రమంలో సిపిఎం నాయకులు పి చిన్న, బుజ్జి, మల్లికార్జునరావులు ప్రజాసమస్యలపై నిలదీశారు. పాచిగుంట, ఎస్టీ కాలనీల సమస్యలపైనా కమిషనర్‌కు వినతిపత్రం అందజేశారు. వినతి పత్రం ఇచ్చిన వారిలో సిపిఎం నాయకులు లక్ష్మయ్య, వెంకటేష్, చక్రవేలు, సుజాత ఉన్నారు. ఈ జన్మభూమి కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డా॥ ఆర్ సుధారాణి, నగర అధ్యక్షులు దంపూరి భాస్కర్, ప్రధాన కార్యదర్శి మన్నెం శ్రీనివాసులు, నాయకులు సూరాసుధాకర్‌రెడ్డి, లవ్లీ వెంకటేష్, చరణ్, సుజాత, మునిశేఖర్, ఉంగరాల హరి పాల్గొన్నారు.



ఎంఎల్‌ఎను నిలదీస్తున్న సిపిఎం నగర కార్యదర్శి టి.సుబ్రమణ్యం

విద్యార్థులకు క్రీడలపై ఆసక్తి అవసరం



బహుమతులు అందిస్తున్న సర్పంచ్ రాజేశ్వరమ్మ

ప్రజాశక్తి-తవణంపల్లి

విద్యార్థులు క్రీడల పట్ల ఆసక్తి పెంచుకోవాలని సర్పంచ్ రాజేశ్వరమ్మ సూచించారు. గత నెల అరగొండ బాలుర ఉన్నత పాఠశాలలో పూతలపట్టు నియోజకవర్గ పరిధిలో నిర్వహించిన ఆటల పోటీల్లో విజేతగా నిలిచిన విద్యార్థులకు మంగళవారం సర్పంచ్ రాజేశ్వరమ్మ బహుమతులు అందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో ప్రతిభ కనబరచాలన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎం భువనేశ్వరి, జిల్లా వ్యాయామ ఉపాధ్యాయుల సంఘం మాజీ అధ్యక్షుడు రవి, రాష్ట్ర కార్యదర్శి రవీంద్రరెడ్డి, పూతలపట్టు జోన్ పరిధిలోని వ్యాయామ ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

జన్మభూమి సామగ్రి పంపిణీ

ప్రజాశక్తి-చిత్తూరు అర్బన్

జన్మభూమి-మాఊరు కార్యక్రమానికి సంబంధించిన ప్రచార సామగ్రిని జిల్లాలోని మండలాలు, మున్సిపాలిటీలకు పంపిణీ చేశామని సమాచార, పౌర సంబంధాలశాఖ ఉప సంచాలకులు తిమ్మప్ప తెలిపారు. మంగళవారం కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ ప్రద్యుమ్నకు ప్రచార సామగ్రిని చూపించారు. ఈ సందర్భంగా డిడి తిమ్మప్ప మాట్లాడుతూ ఐదు వేల పోస్టర్లు, 10 వేల రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రసంగ కాపీలు, జన్మభూమి పాటలు, ఆడియో సందేశం, బ్యాక్‌డ్రాప్ వంటి సామగ్రిని పంపిణీ చేశామని తెలిపారు.

కలెక్టర్‌ను అభినందించిన పార్థసారథి

ప్రజాశక్తి-చిత్తూరు అర్బన్

టాప్ టెన్ ఐఎఎస్‌లో ఒకరుగా నిలిచిన కలెక్టర్ ప్రద్యుమ్నను సామాజిక వేత్త పార్థసారధినాయుడు మంగళవారం కలెక్టర్ బంగ్లాలో కలిసి అభినందనలు తెలిపారు. జిల్లాను అభివృద్ధి దిశగా తీసుకుపోవాలంటూ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.



కలెక్టర్‌కు అభినందనలు తెలుపుతున్న దృశ్యం

కరాటేలో పుంగనూరు విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి-పుంగనూరు

కరాటే పోటీలలో పుంగనూరు విద్యార్థులు ప్రతిభను కనబరిచారు. డిసెంబర్ 30, 31వ తేదీల్లో ఆలిండియా కరాటే ఫెడరేషన్ వారి ఆధ్వర్యంలో 29వ జాతీయ క్రీడలు నిర్వహించారు. ఈ పోటీలకు ఆంధ్రప్రదేశ్ నుంచి 27 మంది విద్యార్థులు పాల్గొన్నారు. వీరిలో పుంగనూరులోని వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థులు ఐదుగురు బాలురు కటా, కుమితె విభాగంలో పాల్గొని ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలు కైవసం చేసుకున్నారు. వీరిలో బి.అనిత్ గోల్డ్ మెడల్, బ్రాంజ్ మెడల్, బి.తేజేస్‌కుమార్ సిల్వర్‌మెడల్, ఎం.వేద అభిషేక్ గోల్డ్ మెడల్, బ్రాంజి మెడల్, ఎ.రెడ్డిదీక్షిత్ బ్రాంజి మెడల్ సాధించారు. వీరిని ఆంధ్రప్రదేశ్ కరాటే అసోసియేట్ అధ్యక్షుడు బి.రామచంద్ర, సదాశివన్‌లు అభినందించారు.



సాధించిన పతకాలతో విద్యార్థులు

నష్టపరిహారం ఇవ్వండి : సిపిఎం



వినతి పత్రం అందజేస్తున్న సిపిఎం నాయకులు

ప్రజాశక్తి-పుత్తూరు అర్బన్

వేణుగోపాల్‌పురం ప్రాజెక్టులో భూములు కోల్పోయిన వారికి వెంటనే నష్టపరిహారం ఇవ్వాలంటూ సిపిఎం జిల్లా నాయకురాలు అరుణ, పట్టణ కార్యదర్శి వెంకటేష్ డిమాండ్ చేశారు. మండల పరిధిలోని గోపాలకృష్ణపురంలో జన్మభూమి-మా ఊరు కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఎంపిపి గంజి మాధవయ్య మాట్లాడుతూ వినతి పత్రాలు తీసుకోవడమే కాదని, గ్రామంలో ఉన్న వ్యక్తిగత సమస్యలను తీర్చడానికి ఇద్దరు అధికారులు గ్రామంలోనే ఉంటారని తెలిపారు. అలాగే గ్రామంలోని సమస్యలను తీర్చడానికి అధికారులందరూ హాజరయ్యారని, వారి ద్వారా ప్రజలతో ముఖాముఖి సమస్యలను తెలపాలంటూ గుర్తు చేశారు. మండల పరిధిలోని తాగునీరు, వ్యక్తిగత మరుగుదొడ్లు, రోడ్లు, డ్రెయినేజీ సమస్యలు, విద్యుత్ సమస్యలు అన్నింటి పరిష్కారం కోసమే జన్మభూమిని నిర్వహిస్తున్నామన్నారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా నాయకురాలు అరుణ, పట్టణ కార్యదర్శి వెంకటేష్ మాట్లాడుతూ వేణుగోపాల్‌పురం ప్రాజెక్టు కోసమంటూ 650 ఎకరాలను గిరిజనుల నుండి తీసుకున్నారని, 2013 భూసేకరణ చట్టం ప్రకారం భూములు కోల్పోయిన వారికి పరిహారం ఇవ్వకుండా ప్రభుత్వం మీనమేషాలు లెక్కిస్తోందని విమర్శించారు. ప్రస్తుతం 26 మందికి మాత్రమే నష్టపరిహారం ఇచ్చారని, మిగిలిన వారికి కూడా ఇవ్వాలని, అలాగే భూములు కోల్పోయిన వారికి భూమికి బదులుగా భూమి ఇవ్వాలని, 20 సంవత్సరాల వరకూ పింఛను సౌకర్యం ఇవ్వాలని డిమాండ్ చేశారు. సమస్యలపై నూతన పదవీ బాధ్యతలు స్వీకరించిన తహశీల్దారు వెంకటేశ్వర్లుకు, ఎంపిపి గంజి మాధవయ్య ఆధ్వర్యంలో వినతి పత్రాన్ని అందజేశారు. స్పందించిన తహశీల్దారు సమస్యను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.

పుత్తూరు తహశీల్దార్‌గా వెంకటేశ్వర్లు

ప్రజాశక్తి-పుత్తూరు అర్బన్: పుత్తూరు తహశీల్దార్‌గా మంగళవారం వెంకటేశ్వర్లు నియమితులయ్యారు. ఈ మేరకు ఆయన మంగళవారం పదవీ బాధ్యతలు చేపట్టారు. గతంలో ఆయన చిత్తూరు కలెక్టర్ కార్యాలయంలో సూపరింటెండెంట్‌గా పనిచేస్తూ నేడు పుత్తూరుకు వచ్చినట్లు తెలిపారు. సమస్యలను త్వరితగతిన పరిష్కరిస్తానని, అలాగే మండల ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని తెలిపారు.



వెంకటేశ్వర్లు

ఘనంగా అర్ధగిరిలో పౌర్ణమి వేడుకలు

ప్రజాశక్తి-తవణంపల్లి

ప్రముఖ పుణ్యక్షేత్రం అర్ధగిరి వీరాంజనేయ స్వామి ఆలయంలో మంగళవారం పౌర్ణమి వేడుకలను ఆలయ చైర్మన్ జెట్టిపల్లి శ్రీనివాసులు, ఇఒ రామకృష్ణారెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామి వారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు, చందన అలంకరణ చేసి భక్తులకు దర్శనం కల్పించారు. అనంతరం అర్చకులు వేణుగోపాలాచార్యుల ఆధ్వర్యంలో సుదర్శన హోమం, ప్రకారోత్సవం నిర్వహించారు. సాయంత్రం పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.

భోజన ప్లేట్లు విరాళం



భోజన ప్లేట్లు అందిస్తున్న దాత మంజునాథ్

ప్రజాశక్తి-తవణంపల్లి

మండలంలోని అర్ధగిరి వీరాంజనేయ స్వామి వారి ఆలయానికి బెంగుళూరుకు చెందిన మంజునాథ్ రూ.17 వేలు విలువచేసే భోజనం ప్లేట్లను విరాళంగా అందించారు. వీటిని మంగళవారం ఆలయ చైర్మన్ జెట్టిపల్లి శ్రీనివాసులుకు అందించారు. అనంతరం ఆయనకు ఆలయ సంప్రదాయం ప్రకారం చైర్మన్ స్వామివారి దర్శనాన్ని కల్పించారు. ఈ కార్యక్రమంలో పాలక మండలి సభ్యులు మునస్వామి, గాంధీ, అశోక్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

జగన్ సంకల్ప యాత్ర పై సమావేశం

ప్రజాశక్తి-పాకాల

వైసిపి రాష్ట్ర అధ్యక్షుడు జగన్‌మోహన్‌రెడ్డి సంకల్ప యాత్ర ఏర్పాట్లపై ఎంఎల్‌ఎ చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి వైసిపి నాయకులతో సమావేశం నిర్వహించారు. మంగళవారం దామలచెరువు మ్యాంగో నగర్‌లో వైసిపి మండల అధ్యక్షుడు జ్యోతి రెడ్డి ఆధ్వర్యంలో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగన్ రాకపై తీసుకోవాల్సిన చర్యలు గురించి చర్చించారు. ఈ కార్యక్రమంలో చెన్నకేశవులురెడ్డి, జవహర్‌బాషా, రహీమ్, సురేష్, మున్నీర్, లోకా విశ్వనాథరెడ్డి, అల్తాఫ్‌తదితరులు పాల్గొన్నారు.